# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శనివారం, 21 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో 'పొంగులేటి' భేటీ



**హైదరాబాద్:** రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శని వారం సమా వేశం కానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో జరగనున్న సమావేశా నికి హాజరు కావాలని రెవెన్యూ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘాలకు ఆహ్వానం అందింది. సమావేశంలో వీఆర్వో వ్యవస్థ పునరుద్ధరణ, వీఆర్‌ఏల విలీనం, పెండింగ్ పదోన్నతులు, ఎన్నికల బదిలీలు తదితర అంశాలపై చర్చ జరిగే అవకాశముంది.



## 'అక్కినేని' స్మారక తపాలా స్టాంపు విడుదల

డా.అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్) 100వ జయంతి సందర్భంగా శుక్రవారం అబిడ్స్‌లోని డాక్ సదన్‌లో అక్కినేని స్మారక తపాలా స్టాంపును సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డా.పీవీఎస్‌రెడ్డి విడుదల చేశారు.



# హైడ్రాకు సర్వాధికారాలు

### చట్టబద్ధత కల్పించాలని మంత్రివర్గం తీర్మానం

డిప్యుటేషన్‌పై 169 మంది అధికారులు, 940 మంది పొరుగు సిబ్బంది

ఓఆర్ఆర్ లోపలున్న చెరువులు, కుంటలు దీని పరిధిలోకి

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ

ఈ ఖరీఫ్‌లో పండే సన్న ధాన్యం కొనుగోలుకు రూ.500 బోనస్

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పూర్తికి రూ.4,637 కోట్ల మంజూరు

### రాష్ట్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్:** హైడ్రాకు చట్టబద్ధతతో సర్వాధికారాలు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. బాహ్య వలయ రహదారి(ఓఆర్ఆర్) లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలతో పాటు వాటి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల పరిరక్షణ అధికారాలన్నీ హైడ్రాకే అప్పగించింది. అన్ని ప్రభుత్వ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై 169 మంది అధికారులను, 940 మంది పొరుగు సేవల సిబ్బందిని హైడ్రాలో నియమించడానికి ఆమోదం తెలిపింది. ఇతర శాఖల మాదిరిగా దీనికి అధికారాల్లో పూర్తి స్వేచ్ఛను కల్పించింది. గతంలో మున్సిపాలిటీలు, వివిధ శాఖలకు సంబంధించిన అన్ని అంశాలను హైడ్రాకు అప్పగించింది. ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 అర్బన్ స్థానిక సంస్థలతో పాటు.. ఇటీవల గ్రేటర్ హైదరాబాద్‌లో చేర్చిన 51 పంచాయతీలు దీని పరిధిలోకి వస్తాయి. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సుమారు 3 గంటల పాటు జరిగింది. నిర్ణయాలను మంత్రులు పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు తెలిపారు. మహిళావర్సిటీకి చాకలి ఐలమ్మ... హ్యాండ్లూమ్‌ద - మిగతా 2వ పేజీలో

## సింగరేణి కార్మికులకు రూ.796 కోట్ల దసరా బోనస్

ఒక్కో శాశ్వత ఉద్యోగికి సగటున రూ.1.90 లక్షలు

తొలిసారిగా ఒప్పంద కార్మికులకూ రూ.5 వేల చొప్పున అందజేత



# బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఏపీ ముఖ్యమంత్రికి బండి సంజయ్ లేఖ

### లడ్డూలో జంతువుల కొవ్వును వినియోగం నీచం



హైదరాబాద్: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జరిగిన కల్తీ వ్యవహారంతో పాటు తిరుమలలో చోటుచేసుకున్న అవినీతి, అన్యమత ప్రచారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఏపీ సీఎంకు లేఖ రాసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వుతో పాటు కల్తీ నెయ్యి, చేప నూనెను వినియోగించారంటూ వస్తున్న కథనాలు భక్తులు, హిందువులను తీవ్రంగా కలచివేస్తున్నాయన్నారు. "ఏపీలో గత పాలకులు తితిదే పవిత్రతను దెబ్బతీశారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరుగుతోందని అప్పట్లో అనేక ఫిర్యాదులొచ్చినా చర్యలు కరవయ్యాయి. శేషాచలం కొండల్లో ఎర్రచందనాన్ని కొల్లగొడుతూ ఏడుకొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని విమర్శలొచ్చినా గత ప్రభుత్వం స్పందించలేదు. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించడానికి, తితిదేపై కోట్ల మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు జరిగిన కుట్రగా దీన్ని భావిస్తున్నాం. ఈ అంశంలో ఉన్నతస్థాయి వ్యక్తుల ప్రమేయాన్ని నిర్ధారించడంతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ విచారణను కొనసాగించాల్సి ఉంది. ఈ కారణంగా ప్రభుత్వం సీబీఐతో విచారణ చేయిస్తేనే వాస్తవాలు నిగ్గు తేలుతాయి. హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ఏపీ ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించి దోషులను కఠినంగా శిక్షిం చేలా చర్యలు తీసుకోవాలి" అని ఏపీ సీఎంకు రాసిన లేఖలో కోరినట్లు తెలిపారు.



## ఓటుకు నోటు కేసు...

# బదిలీకి సుప్రీం నిరాకరణ

పిటిషన్‌లో అనుమానాలు తప్పితే ఆధారాలు లేవన్న సర్వోన్నత న్యాయస్థానం

'సుప్రీం' మాజీ న్యాయమూర్తి పర్యవేక్షణకూ నిరాకరణ

ప్రాసిక్యూషన్‌లో జోక్యం చేసుకోవద్దని సీఎంకు నిర్దేశం

కేసు వివరాలను సీఎంకి నివేదించొద్దని ఆదేశం

**దిల్లీ:** ఓటుకు నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా కోర్టుకు బదిలీ చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కేసులో నిందితుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నందున ప్రాసిక్యూషన్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని, విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. బదిలీ చేయడం సాధ్యంకాకుంటే కనీసం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పర్యవేక్షించేలా చూడాలన్న వినతినీ తిరస్కరించింది. ప్రస్తుత పిటిషన్‌ను అనుమానాల ఆధారంగా దాఖలు చేశారే తప్పితే ప్రాథమిక ఆధారాలేమీ లేవంది. ఇదే సమయంలో కేసు ప్రాసిక్యూషన్ విషయంలో జోక్యం చేసుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిర్దేశించింది. దిల్లీ మద్యం కేసులో కవితకు సుప్రీంకోర్టు జారీ చేసిన బెయిల్‌పై ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడి హోదాలో చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి చెప్పిన క్షమాప ణలను పరిగణనలోకి తీసుకొని ఆ విషయాన్ని అంతటితో ముగిస్తున్నట్లు వెల్లడించింది. ఈ కేసులో జగదీశ్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాదులు అరియామా సుందరం, దామా శేషాద్రినాయుడు... తెలంగాణ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్‌రోహత్గీ, సిద్దార్థలూథ్రా, మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. వాటిని విన్న అనంతరం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీవిశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పు ఇచ్చింది. "అవినీతి నిరోధక చట్టం సెక్షన్-12 కింద నమోదైన ఈ కేసు విచారణను హైదరాబాద్ ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం నుంచి మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా కోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్ వేశారు. కేసులో 2వ ప్రతివాదిగా ఉన్న వ్యక్తి(రేవంత్‌రెడ్డి) ప్రస్తుతం తెలంగాణ సీఎం/హోంమంత్రి హోదాలో కొనసాగుతున్నందున ఆయనకు నేరుగా ప్రాసిక్యూషన్‌పై - మిగతా 2వ పేజీలో

నెలవారీగా నిధులు వారం వారం సమీక్ష

మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డితో కలిసి టన్నెల్ పరిశీలన

ప్రాజెక్టుల పురోగతిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష

## 20 నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్

# ప్రాజెక్టు పూర్తి చేస్తాం


**నల్లగొండ:** ఎస్ఎఎల్‌బీసీ టన్నెల్ తవ్వకం పనులను పూర్తి చేసేందుకు నెలవారీగా నిధులు ఇస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. టన్నెల్‌ను ప్రతినెలా రెండు వైపులా 400 మీటర్లు తవ్వితే రూ.14 కోట్లు ఖర్చు అవుతుందని, ఆ నిధులు ఇచ్చేందు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఒక్కోవైపు 300 మీటర్ల చొప్పున తవ్వినా నిధులను ఇస్తామని చెప్పారు. ఈ లెక్కన 20 నెలల్లో ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం ఉంటుందని కాం ట్రాక్టు సంస్థ వెల్లడించిందన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా మన్నేవారిపల్లి వద్ద చేపట్టిన ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం పనులను శుక్రవారం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం నీటిపారుదల శాఖ, విద్యుత్ అధికారులతో అక్కడే సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ టన్నెల్ పనులకు అయ్యే నిధులను గ్రీన్‌చానల్ ద్వారా ప్రతినెలా ఆర్థికశాఖ నుంచి ఇస్తామని, ఇప్పటికే రూ.42 కోట్లు ఇచ్చి పనులను మొదలు పెట్టించామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అమెరికా వెళ్లి టన్నెల్ బోర్‌మిషన్ బేరింగ్ - మిగతా 2వ పేజీలో



## కాళేశ్వరం తెలంగాణ రైతుకు

# వెయ్యి ఏనుగుల బలం

**దుబ్బాక:** కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుకు వెయ్యి ఏనుగుల బలమని, మేడిగడ్డ కొట్టుకుపోయిందని, కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగపాలయ్యాయని చిల్లర రాజకీయా లు చేసిన కాంగ్రెస్..ఇవాళ సిగ్గుతో తలదించుకోవాలని మాజీమంత్రి టి.హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లాలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో 21 టీఎంసీల నీరు చేరడంతో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతారెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలసి శుక్రవారం హరీశ్‌రావు సందర్శించి పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయి ఉంటే ఈ రోజు మల్లన్నసాగర్‌లోకి ఇంత నీరు ఎక్కడి నుంచి వచ్చిందో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి నుంచి లక్ష్మీబరాజ్, అన్నపూర్ణ బ్యారేజ్ నుంచి రంగనాయకసాగర్, అక్కడి నుంచి మల్లన్నసాగర్.. ఇక్కడి నుంచి కొండపోచమ్మ సాగర్ దాక గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయంటే అది కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండటం వల్లనే సాధ్యమైందని చెప్పారు.



**మల్లన్నసాగర్ వద్ద ఉద్రిక్తత**

మల్లన్నసాగర్‌ను సందర్శనకు హరీశ్‌రావు తదితరులు - 2లో



# షూటింగ్‌ల పేరుతో వేరే ప్రాంతాలకు తీసుకెళ్లి అత్యాచారం

### బాధితురాలి తల్లికి కూడా ఈ విషయాలు చెప్పిన వైనం

### రిమాండ్ రిపోర్ట్‌లో విషయాలు

**హైదరాబాద్/రాజేంద్రనగర్:** తీవ్రమైన లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా అలియాస్ జానీ మాస్టర్‌కు న్యాయస్థానం 14 రోజుల జ్యూడీషియల్ రిమాండ్ విధించింది. జానీ వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న బాధితురాలు (21) తనపై జానీ మాస్టర్ పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఈనెల 15న పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అప్పటినుంచి పరారీలో ఉన్న జానీని గురువారం గోవాలోని గ్రాండ్ లియోనీ - మిగతా 2వ పేజీలో

## అమృత్ టెండర్లలో అవినీతి నిగ్గు తేల్చండి

టెండర్ల అవకతవకల్లో సీఎం బావమరిదికి భాగస్వామ్యం..

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు కేటీఆర్ లేఖ

2లో

## చవకబారు విమర్శలు మానుకో కేటీఆర్

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర హెచ్చరిక

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 21 సెప్టెంబర్, 2024

# బదిలీకి సుప్రీం నిరాకరణ

మొదటి పేజీ తరువాయి

నియంత్రణ ఉంటుందని, ఏసీబీ డీజీ ముఖ్యమంత్రి/హోంమంత్రులకే బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అందుకే కేసు ట్రయల్‌ను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ఒకవేళ విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయడానికి కోర్టు సుముఖంగా లేకుంటే సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పర్యవేక్షించేలా ఆదేశించాలని విన్నవించారు. ఈ వాదనలను ప్రతివాదుల తరఫు సీనియర్ న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే ట్రయల్ సగం జరిగిపోయిందని, చాలామంది సాక్షుల విచారణ పూర్తయిందన్నారు. పిటిషనర్(జగదీశ్‌రెడ్డి) భాగస్వామిగా ఉన్న గత ప్రభుత్వ హయాంలో నియమితులైన ప్రాసిక్యూటరే ఇప్పుడూ విచారణ కొనసాగిస్తున్నారనీ గుర్తుచేశారు. అయితే, ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రెండో ప్రతివాది... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ కేసు ప్రాసిక్యూషన్‌లో జోక్యం చేసుకోకూడదని ఆదేశిస్తున్నాం. అలాగే ప్రాసిక్యూషన్ వివరాలను సైతం ఏసీబీ డీజీ... ముఖ్యమంత్రికి నివేదించకూడదని నిర్దేశిస్తున్నాం. ప్రస్తుత ప్రాసిక్యూటర్‌పై పిటిషనర్ పూర్తి విశ్వాసం వ్యక్తంచేశారు. అందువల్ల ఈ దశలో ఈ పిటిషన్‌ను మేం స్వీకరించడం లేదు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండానే కేవలం అనుమానాలతో తాజా పిటిషన్ దాఖలు చేశారు. ఒకవేళ రెండో ప్రతివాది ముున్ముందు ఈ కేసులో జోక్యం చేసుకున్నట్లు ఏవైనా ఆధారాలు చూపితే అప్పుడు ఈ వినతిని పరిగణనలోకి తీసుకొనే అంశాన్ని పరిశీలిస్తుంది” అని పేర్కొంటూ జస్టిస్ గవాయి విచారణ ముగించారు.

**రాజ్యాంగ వ్యవస్థలు పరస్పరం గౌరవించుకోవాలి**

గత విచారణ సమయంలో రెండో ప్రతివాది(రేవంత్‌రెడ్డి), ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీ చేసిన అభ్యంతరకరమైన ట్వీట్లపై మేం అభ్యంతరం వ్యక్తంచేశాం. దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతివాది(రేవంత్‌రెడ్డి) కోర్టుకు క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ దాఖలుచేశారు. ఆ క్షమాపణలు పత్రికల్లోనూ ప్రచురితమైనట్లు చెప్పారు. అందువల్ల మేం ఆ విషయాన్ని ఇంతటితో ముగిస్తున్నాం. అయినప్పటికీ శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు వేటికవి రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలో పని చేసుకుపోవాలని సూచిస్తున్నాం. ఈ రాజ్యాంగ వ్యవస్థలూ తమ పనులను పరస్పరం గౌరవించుకోవాలి. అవాంఛనీయ వ్యాఖ్యలు వ్యవస్థల మధ్య ఘర్షణ తీసుకొస్తాయి. అందువల్ల కోర్టుల ఉత్తర్వులపై ఎవరైనా వ్యాఖ్యలు చేసేముందు జాగ్రత్తగా ఉండాలి. ఎవ్వరూ హద్దులు దాటకూడదు.

# షూటింగ్‌ల పేరుతో వేరే ప్రాంతాలకు తీసుకెళ్లి అత్యాచారం

మొదటి పేజీ తరువాయి


రిసార్ట్‌లో సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తరలిం చారు. ఆస్పత్రిలో వైద్య పరీక్షల తర్వాత నార్సింగి పోలీసులు అతడిని శుక్రవారం మధ్యాహ్నం రాజేంద్ర నగర్ ఉప్పర్‌పల్లిలోని కోర్టులో హాజరు పరిచారు. దీంతో జానీ మాస్టర్‌కు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం భారీ బందోబస్తు మధ్య జానీ మాస్టర్‌ను చంచల్‌గూడ జైలుకు తరలిం చారు. నార్సింగి పోలీసులు న్యాయస్థానానికి సమర్పించిన రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన అంశాలను పొందుపరిచారు.

**అల వైకుంఠపురంతో కలిసి..:** ‘అల వైకుంఠపురం’సినిమాలోని ఓ పాట చిత్రీకరణ సమయంలో తొలిసారిగా జానీ మాస్టర్‌తో బాధితురాలికి పరిచయం ఏర్పడింది. అదే రోజు మాస్టర్ మేనేజర్ ఒకరు బాధితురాలికి ఫోన్ చేసి జానీ మాస్టర్, మరో ఇద్దరు అసిస్టెంట్లు రాహుల్, మోయిన్‌లతో కలిసి 2020 జనవరి 10న ముంబై వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించాడు. ముంబైలోని ఓ హోటల్‌లో చెకిన్ అవుతున్న క్రమంలో జానీ తన ఆధార్ కార్డు, ఇతరత్రా డాక్యుమెంట్లను బాధితురాలికి ఇచ్చాడు. అదే రోజు రాత్రి 11%-%12 గంటల సమయంలో జానీ మాస్టర్ బాధితురాలికి ఫోన్ చేసి ఉదయం తాను ఇచ్చిన ఆధార్, డాక్యుమెంట్లను తీసుకొని గదికి రావాలని ఆదేశించాడు.

**డోర్ వెనకాల దాక్కొని..:** అప్పటికే జానీ మాస్టర్ గది తలుపులు తెరిచి, వెనకాల దాక్కొని ఉన్నాడు. బాధితురాలు గది లోపలికి వెళ్లగానే ఒక్కసారిగా తలుపులు మూసేసి, లాక్ వేసేశాడు. దీంతో భయపడిపోయిన బాధితురాలు తనను వదిలేయాలని ప్రాధేయపడుతూ తలుపులు తెరిచేందుకు ప్రయత్నించగా.. జానీ మాస్టర్ ఆమెను అడ్డుకొని, లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం బయట ఎవరికైనా చెబితే అసిస్టెంట్ జాబ్ నుంచి తీసేయడమే కాకుండా చిత్ర పరిశ్రమలో అవకాశాలు రాకుండా చేస్తానని బెదిరించాడు. బాధితురాలి నిస్సహాయతను ఆసరా చేసుకున్న జానీ మాస్టర్ షూటింగ్‌ల పేరు చెప్పి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి హోటల్ గదులు, వ్యానిటీ వ్యాన్‌లలో అత్యాచారానికి పాల్పడ్డాడు. జానీ మాస్టర్ వేధింపులు, ఆగడాలను తట్టుకోలేకపోయిన బాధితురాలు కొన్ని నెలల పాటు ఇంట్లో ఒంటరిగా ఉండిపోయింది. కానీ, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఏమైనా పని ఉంటే అవకాశం ఇప్పించాలని నిందితుడు జానీ మాస్టర్‌ను సంప్రదించింది. తన లైంగిక వాంఛను తీర్చనన్నందుకు షూటింగ్ సమయంలో అందరి ముందు బాధితురాలిని అవమానపరిచేవాడు.

**మతం మార్చుకొని పెళ్లి చేసుకోవాలంటూ..:** మతం మార్చుకొని తనను పెళ్లి చేసుకోవాలంటూ జానీ మాస్టర్ బాధితురాలిని బలవంతం పెట్టాడు. ఒక రోజు జానీ మాస్టర్ బాధితురాలికి ఫోన్ చేసి షూటింగ్‌కు రావాలని సూచించాడు. దీంతో తన తల్లి ఇంట్లో లేదని, ఆరోగ్యం బాలేక ఇంట్లో ఉన్నానని తెలిపింది. దీన్ని ఆసరా చేసుకున్న నిందితుడు బాధితురాలి ఇంటికి వెళ్లి బలవంతంగా అఘాయిత్యానికి పాల్పడ్డాడు. జానీ తన భార్య సుమలత అలియాస్ ఆయేషాతో కలిసి బాధితురాలికి ఇంటికి వెళ్లి ఆమెను భయభ్రాంతులకు గురి చేశాడు. చిత్ర పరిశ్రమలో జానీకి ఉన్న పరిచయాల కారణంగా బాధితురాలికి ఎక్కడా పని దొరకకుండా ఇబ్బందులకు గురి చేశాడు. ఈ క్రమంలో బాధితురాలు ఇంట్లో లేని సమయం చూసి ఓ రోజు ఆమె ఇంటికి వెళ్లి బాధితురాలితో ఉన్న శారీరక సంబంధం గురించి ఆమె తల్లికి వెల్లడించాడు. ఇక, చిట్టచివరికి బాధితురాలు జానీ అసిస్టెంట్ మోయిన్‌కు ఈ విషయాలు తెలిపింది. అతని సూచన మేరకు బాధితురాలు తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ (టీఎఫ్‌టీడీడీఏ) సంఘం అధ్యక్షుడికి ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలుసుకున్న జానీ వెంటనే సంఘం డ్రైవర్ రాజేశ్వర్ రెడ్డిని తీసుకొని గోవాకు పరారయ్యాడు. కాగా, కోర్టు వద్ద జానీ మాస్టర్ భార్యను ఈ విషయమై ప్రశ్నించగా అంతా కోర్టులో తేలుతుందని సమాధానం ఇచ్చారు.

# అలైన్‌మెంట్ మార్పు వెనుక అరాచకం: వేముల



హైదరాబాద్: రీజనల్ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ మార్పుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భూదందాలకు తెరలేపుతోందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నేతల సొంత లాభం కోసం అలైన్‌మెంట్ మార్చు తూ పేదల భూముల నుంచి రోడ్డును తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలైన్‌మెంట్ మార్పు వెనకాల దందాలు, అరాచకాలు ఎవరి కోసం జరుగుతున్నాయో ప్రభుత్వం చెప్పాలన్నా రు. అలైన్‌మెంట్ మార్పుపై ప్రజలకు ఉన్న అనుమానాలను సీఎం రేవంత్ నివృత్తి చేయాలన్నా రు. పార్టీ నేతలు శుభప్రద్ పటేల్, కిషోర్, రాకేశ్‌కుమార్ తదితరులతో కలసి వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రీజనల్ రింగు రోడ్డు ఉత్తరభాగం అలైన్‌మెంట్ ఇప్పటికే ఆమోదం పొందగా, గతంలోనే ఖరారు చేసిన దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు కేంద్రం ఆమోదం లభించాల్సి ఉందన్నారు.

# హైడ్రాకు సర్వాధికారాలు

మొదటి పేజీ తరువాయి



సంస్థకు కొండా లక్ష్మణ్ పేర్లు

కోఠిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరును, తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరును, కొత్తగా ఏర్పాటైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. “రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ సంస్థకు మనోహరాబాద్ మండలంలో లాజిస్టిక్ పార్క్ కోసం 72 ఎకరాలు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో పారిశ్రామిక పార్కుకు 58 ఎకరాలను మంత్రివర్గం కేటాయించింది.

**మెడికల్ కాలేజీలలో 3 వేల పోస్టులకు నోటిఫికేషన్**

ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది నియామకానికి క్యాబినెట్ అనుమతించింది. కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజీలలో 3 వేల పైచిలుకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులకు అనుమతిచ్చింది. వాటి భర్తీకి త్వరలో నోటిఫికేషన్ జారీచేస్తారు. కోస్గిలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ, హకీంపేటలో జూనియర్ కాలేజీ మంజూరుచేసింది. ప్రాంతీయ వలయ రహదారి(ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ఖరారుకు 12 మంది ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. దీనికి పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి కన్వీనర్‌గా ఉంటారు. పోలీసు ఆరోగ్య భద్రత పథకాన్ని స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు వర్తింపజేస్తారు. తదుపరి మంత్రివర్గ సమావేశం వచ్చే నెల మొదటివారంలో ఉంటుంది. అప్పుడు ఇందిరమ్మ ఇళ్లతో పాటు మిగిలిన అంశాలపై నిర్ణయాలు తీసుకుంటాం” అని పొంగులేటి చెప్పారు.

**2027 నాటికి ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి**

ప్రస్తుత ఖరీఫ్‌లో పండే సన్న ధాన్యం కొనుగోలుకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బోనస్‌కు అవసరమైన నిధుల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు వివరించారు. “గత 20 ఏళ్లుగా నల్గొండ జిల్లాలో పెండింగులో ఉన్న ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తిచేయడానికి సవరించిన అంచనా వ్యయం ప్రకారం రూ.4,637 కోట్ల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ టన్నెల్ పనులను శుక్రవారం పరిశీలించి నిర్మాణ సంస్థతో సుదీర్ఘంగా చర్చించిన తర్వాత మంత్రివర్గ సమావేశంలో ఆమోదించాం. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులపై నిర్ణయం తీసుకున్నాం. దీనికి పర్యావరణంతో పాటు ఇతర అనుమతులన్నీ వేగంగా తీసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని క్యాబినెట్ నిర్ణయించింది. కాళేశ్వరంపై రూ.లక్ష కోట్లు వ్యయం చేసినా లక్ష ఎకరాలకు నీరు రాలేదు. కానీ తాజాగా సవరించిన అంచనాలతో రూ.4,637 కోట్లు ఎస్ఎల్‌బీసీకి ఖర్చుపెడితే.. గ్రావిటీ ద్వారా 4 లక్షల ఎకరాలకు నీరు వస్తుంది. మరో 2, 3 నెలల్లో ఈ పనులు మొదలవుతాయి. నెలకు 400 మీటర్ల సొరంగం తవ్వకం పనులు చేయాలి. 2027 సెప్టెంబరు వరకూ పనులు పూర్తిచేయాలని నిర్మాణ సంస్థకు ఆదేశాలిచ్చాం. ఇది పూర్తయితే శ్రీశైలం రిజర్వాయర్ డెడ్ స్టోరేజీ స్థాయి నుంచి కూడా నీటిని తీసుకోవచ్చు. రోజుకు 4 వేల క్యూసెక్కులు, ఏడాదికి 30 టీఎంసీలతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. వచ్చే నెలలో కొత్త రేషన్‌కార్డులు ఇచ్చి.. జనవరి నుంచి కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేస్తాం” అని చెప్పారు.

**ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం**

ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తిచేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలపడం నల్గొండ జిల్లా ప్రజలకు ఎంతో సంతోషకరమైన వార్త అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. దీంతో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. “ఇది అవుతుందా... లేదా... అని కేసీఆర్ గతంలో అసెంబ్లీలో వ్యంగ్యంగా మాట్లాడారు. 2004లో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టును చేర్చాం. తర్వాత నాటి సీఎం వైఎస్‌పై ఒత్తిడి తెచ్చి దానిని మంజూరు చేయించాం. కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని గత పదేళ్లలో రూ.3 వేల కోట్లు ఖర్చుపెట్టకుండా అప్పటి సీఎం కేసీఆర్ దాన్ని పక్కన పడేశారు. సొరంగం తవ్వే పనులకు అవసరమైన సామగ్రి కోసం నేను అమెరికా వెళ్లి సంబంధిత కంపెనీ వారితో చర్చించాను. అక్కడ ఒక రోజు మొత్తం సమావేశం పెట్టుకున్నాం. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ మాయం చేశానని కేసీఆర్ చెప్పుకొన్నారు. కానీ నిజానికి గత పదేళ్లలో ఫ్లోరైడ్ ఇంకా పెరిగింది. కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం నల్గొండలో ఫ్లోరైడ్ 10 పీపీఎం ఉంది. మిషన్ భగీరథకు నల్గొండలో రూ.6 వేల కోట్లు ఖర్చుపెడితే.. అందులో రూ.4 వేల కోట్ల స్కాం జరిగింది. పనిచేసే ప్రభుత్వానికి.. మాటల ప్రభుత్వానికి మధ్య తేడా ఇది” అని అన్నారు.

# సింగరేణి కార్మికులకు రూ.796 కోట్ల దసరా బోనస్



**హైదరాబాద్:** సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీపి కబురు అందించారు. గతేడాది సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా దసరా బోనస్‌ను ప్రకటించినట్లు సీఎం వెల్లడించారు. ఒక్కో కార్మికునికి సగటున రూ.1.90 లక్షల చొప్పున బోనస్ అందజేయనుండగా.. తొలిసారిగా సంస్థలోని ఒప్పంద కార్మికులకు ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ విషయాలను వెల్లడించారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ.. “తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియలో అగ్రభాగాన నిలబడి.. ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లింది సింగరేణి కార్మికులు. వారి శ్రమ, పోరాట పటిమతో తెలంగాణ సాధనలో అత్యంత క్రియాశీలక, ప్రత్యేక పాత్ర పోషించారు. అలాంటి సింగరేణి ఉత్పత్తులు, వ్యాపారంలో వచ్చిన లాభాలను కార్మికులకు పంచడం ద్వారా వారి కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలని రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది” అని పేర్కొన్నారు.

**లాభాల్లో 33 శాతం బోనస్: ఉప ముఖ్యమంత్రి**

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. “సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు.. పలు సంస్థలకు, ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించగా.. మిగిలినవి రూ.2,412 కోట్లు. ఇందులో మూడో వంతు(33 శాతం) రూ.796 కోట్లను కార్మికులకు బోనస్‌గా ప్రకటిస్తున్నాం. సింగరేణిలో 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులున్నారు. ఒక్కొక్కరికీ బోనస్ కింద సగటున రూ.1.90 లక్షలు అందించనున్నాం. గతేడాది రూ.1.70 లక్షలు మాత్రమే అందింది. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు చరిత్రలోనే తొలిసారిగా ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున బోనస్‌ను అందజేస్తున్నాం.

**విస్తరణే లక్ష్యం..**

సింగరేణి ఆర్జించిన లాభాలను భవిష్యత్ అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించాం. దానిప్రకారం.. సౌర విద్యుదుత్పత్తిని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మరో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్‌కో ఆధ్వర్యంలో మరో 800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన(పిట్‌హెడ్) 2,400 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తాం. కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధు నికీకరణతో పాటు.. హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసు పత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం” అని వెల్లడించారు.

# విమానాశ్రయాల నిర్మాణానికి చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి



గురించి మాట్లాడారని, బేరింగ్ రాగానే పనులు మరింత వేగం అవుతాయన్నారు. రాష్ట్ర విభజన కంటే ముందే ఎస్-ఎల్‌బీసీ సొరంగం 32 కిలోమీటర్లు పూర్తయిందని, మరో 11 కిలోమీటర్లు చేస్తే రూ.వెయ్యి కోట్లతో ఎప్పుడో పూర్తయ్యేదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ వ్యయం రూ.4 వేల కోట్లకు పెరిగిందని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు పాలసీని రూపొందించామని తెలిపారు. ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను చేస్తూనే వాటికి సంబంధం లేకుండా సాగునీరు వచ్చే ఎత్తిపోతలు, ఆర్అండ్ఆర్, ఫారెస్ట్ క్లియరెన్స్ పనులను పూర్తి చేయాలన్నారు. సాగర్ ఎడమకాలువ లైనింగ్ పూర్తి చేయాలన్నారు. హై లెవెల్ కెనాల్‌కు సంబంధించి భూసేకరణ, అటవీ భూముల అనుమతి వంటి వాటికి ప్రత్యేక అంచనాలు రూపొందించి పంపాలని అధికారులను ఆదేశించారు. డిండి, నక్కలగండి, ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి వాటికి ఒకే ఫైల్లో ప్రతిపాదనలు పంపిస్తే మంజూరు చేస్తామని, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి నిధులను ఇస్తామని చెప్పారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని బునాదిగాని కాలువ, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల పనులు కూడా పూర్తి చేస్తామన్నారు.

**రూ.4400 కోట్లతో ఎస్ఎల్‌బీసీకి ఆమోదం**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం రూ.4400 కోట్ల పెంచి కేబినెట్‌లో ఆమోదిస్తామని సాగునీటి పారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. సొరంగం పనుల కోసం అయ్యే ఖర్చును ఏజెన్సీకి చెల్లిస్తామని, ఈ ప్రాజెక్టు మొత్తాన్ని 2027 సెప్టెంబర్ 20 నాటికి పూర్తి చేసి, సాగునీటిని అందిస్తామన్నారు. డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్ష చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీశాఖ అనుమతులు తీసుకొచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో చర్యలు చేపడతామన్నారు. దీనిపై దృష్టి సారించాలని ఎంపీ రఘువీర్‌రెడ్డిని కోరారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ, బునాదిగాని కాలువలు గ్రావిటీ ద్వారా నీటిని అందిస్తాయని, ఈ మూడు కాలువలకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు.

**టన్నెల్‌తో శాశ్వత పరిష్కారం: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ద్వారా 4 లక్షల ఎకరాలకు గ్రావిటీ ద్వారా నీరు అందుతుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టంగండి సిస్టర్స్ ద్వారా ఎత్తిపోసే దానికంటే ఇదే శాశ్వత పరిష్కారమన్నారు. అందుకే టన్నెల్‌ను మంజూరు చేయించామని, దానిని పూర్తి చేస్తామని చెప్పారు. పుట్టంగండిలో ప్రస్తుతం మరమ్మతులో ఉన్న నాలుగో మోటార్ ద్వారా తక్షణమే నీటిని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఎల్‌బీసీని వేగంగా పూర్తి చేసేందుకు నెలకు రూ.30 కోట్లు ఇవ్వాలని కోరారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం డిండి ఎత్తిపోతల కింద దాదాపుగా పూర్తయిన గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్లను వర్షాధారంగా నీటిని నింపుకోవచ్చని వాటికి సంబంధించిన పనులను చేపట్టాలని కోరారు.

# వెయ్యి ఏనుగుల బలం

మొదటి పేజీ తరువాయి

వస్తున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. కాంగ్రెస్ నాయకులను బలవంతంగా అక్కడి నుంచి పోలీసులు పంపించారు. మధ్యాహ్నం భారీ కాన్వాయ్, వందలాది మంది బీఆర్ఎస్ శ్రేణులతో హరీశ్‌రావు అక్కడికి చేరుకున్నారు. దీంతో సాయంత్రం వరకు మల్లన్నసాగర్ పరిసరాలు అంతా పోలీస్ నిఘా నీడలోనే కనిపించాయి.

# చవకబారు విమర్శలు మానుకో కేటీఆర్

**హైదరాబాద్:** ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య వ్యవస్థపై చవకబారు విమర్శలు మానుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావును మంత్రి దామోదర రాజనర్సింహ మరోసారి హెచ్చరించారు. ఈహెచ్ఎస్‌పై కేటీఆర్ చేసిన ట్వీట్‌పై మంత్రి ఘాటుగా స్పందించారు. ఆరోగ్యశ్రీ, ఈహె చ్ఎస్, జేహెచ్ఎస్ స్కీమ్‌లను పదేళ్లు భ్రష్టు పట్టించి, ఇప్పుడు నీతులు చెబుతారా అంటూ మంత్రి దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పాలనలో ఆరోగ్యశ్రీ బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల, పేదలకు, ఉద్యోగులకు ఆ స్కీమ్ సేవలు అందకుండా పో యాయన్నారు. ఈహెచ్ఎస్ కింద ట్రీట్‌మెంట్ కోసం పోయిన ఉద్యోగులు, పెన్షనర్లను కార్పొరేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలు అవమానిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు చోద్యం చూశారని విమర్శించారు. “మా వేతనాల్లో నుంచి కంట్రిబ్యూషన్ ఇస్తాం, స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ఉద్యోగులు, పెన్షనర్లు కోరినా పట్టించుకోలేదు. పదేళ్లు మోసం చేసింది చాలదన్నట్టు, ఎన్ని కల ముందు హడావుడిగా డమ్మీ జీవో ఇచ్చి మరోసారి ఉద్యోగులను మోసం చేసే కుట్రలు చేశారు. మీ కుట్రలు, కుతంత్రాలు తెలుసుకోలేనంత అమాయకులు కాదు ఉద్యోగులు. ఇకనైనా ఇలాంటి చవకబారు విమర్శలు మానుకోవాల”ని మంత్రి హెచ్చరించారు.

# అమృత్ టెండర్లలో అవినీతి నిగ్గు తేల్చండి

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతున్న అంశంలో జోక్యం చేసుకొని నిజాలను నిగ్గు తేల్చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు మనోహర్‌లాల్ కట్టర్, టోచన్ సాహూలకు కేటీఆర్ శుక్రవారం లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో దాదాపు రూ.1,500 కోట్లు విలువ చేసే పనులు ముఖ్యమంత్రి సొంత బావమరిది కంపెనీకి అర్హతలు లేకున్నా కట్టబెట్టారన్న ఆరోపణల్లో నిజాలు బయట పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఈ అంశంలో సమాచారం ఇవ్వడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి బావమరిది ఈ మొత్తం వ్యవహారంలో భాగస్వామిగా ఉన్నాం న్నారు. అమృత్ పథకంలో గత తొమ్మిది నెలలుగా జరిగిన ప్రతి టెండర్లను సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ టెండర్లను రద్దు చేయాలని కేటీఆర్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది సుజన్‌రెడ్డికి చెందిన కంపెనీ ఇతర కంపెనీలతో కలిసి రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ ప్రాజెక్టుల కాంట్రాక్టులను ఎలాంటి అర్హతలు లేకున్నా దక్కించుకుంటున్న విషయాన్ని తన లేఖలో కేటీఆర్ ప్రస్తావిం చారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో కొడంగల్ ఎత్తిపోతల కాంట్రాక్టు పనులను సృజన్ రెడ్డి కంపెనీతోపాటు గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక ఆరోపణలు చేసిన సదరు కంపెనీతో పాటు మరో కంపెనీకి అప్పజెప్పినట్టు కేటీఆర్ తన లేఖలో కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

# కలెక్టరేట్ కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడి

**బీసీ ఫ్రంట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా**

**4500 ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి**

**కులగణన చేపట్టాలి 42శాతం రిజర్వేషన్ ఇయ్యాలి**

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్20 (వాయిస్ టుడే) కులగణన చేయాలని, ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలనీ కలెక్టరేట్ ను ముట్టడించిన విద్యార్థులు ధర్నా చేపట్టారు. బహుజన బీసీ ఫ్రంట్ ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేసి, ధర్నా చేపట్టిన విద్యార్థులు. గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు 4500 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బి.సి ఫ్రంట్ అధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడి చేశారు. పంచాయతీ రాజ్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటిసి తదితర స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచాలని డిమాండ్ చేశారు.

కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ బిసి ఫ్రంట్ చైర్మన్ జి మల్లేశ్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న ఇంతవరకు కులగణన చేయడం లేదనీ, ఎన్నికల వాగ్దానం ప్రకారం బీసీ రిజర్వేషన్లను 42శాతంకు పెంచడం లేదని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ఇచ్చిన



వాగ్దానం నెరవేర్చరా? దిక్కరిస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం పంచాయతీరాజ్ మున్సిపల్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతంకు పెంచాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ బీసీల గురించి అనుకూలంగా మాట్లాడుతున్నారు. కానీ ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంపు గురించి మాట్లాడంలేదని అణిచివేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ వాగ్దానాలను అమలు చేయడం లేదన్నారు. రంగారెడ్డి జిల్లాలో 214 జూనియర్ కాలేజీలు, 82 డిగ్రీ కాలేజీలు, 255 వృత్తి విద్యా కాలేజీలు ఉండగా ఈ కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో 2022-2023 సంవత్సరంలో ఫీజుల బకాయిలు 73కోట్ల 80లక్షల, 2023-2024 సంవత్సర ఫీజుల బకాయిలు 148 కోటు మరియు మెస్ ఛార్జీలు కలిపి 317కోట్లు పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. వీటిని వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని మల్లేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

విద్యార్థులకు - గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు 4500 కోట్లు ఉన్నవని వీటిని చెల్లించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఫీజుల బకాయిలు చెల్లించక పోవడంతో, విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థుల సర్టిఫికేట్లు కాలేజీ యజమాన్యం ఇవ్వడంలేదు. సర్టిఫికెట్ లేకపోవడంతో పై చదువులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, విద్యా సంవత్సరం పోతుందని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల పట్ల వారి యొక్క చదువు పట్ల శ్రద్ధచూపి వెంటనే ఈ యొక్క బకాయిలను విడుదల చేయాలని కోరారు. అనంతరం బీసీ ఫ్రంట్ నాయకులు, విద్యార్థులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను కలిసి ఫీజ్ బకాయిలపై మెమరాండం అందించడం జరిగింది.



## మంత్రి కొండా సురేఖను సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు

హైదరాబాద్, సెప్టెంబర్20( వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మురళి పటేల్ ని తెలంగాణ రాష్ట్ర మునూరుకాపు అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ అందరూ కలిసి మున్నూరు కాపులకి కార్పొరేషన్ కమిటీని ప్రకటించాలని 33 జిల్లాలకి సీఎం చెప్పిన విధంగా రెండు ఎకరాల భూమి రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని ఈ విషయంలో మున్నూరు కాపుల తరపున మంత్రి ని బాధ్యత తీసుకుని సీఎం తో మాట్లాడి త్వరితగతిన అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్నూరు కాపులకి సంబంధించిన ముఖ్యమైన విషయాలను కొండా దేవయ్య ఆధ్వర్యంలో చర్చించడం కోకపాట ల్యాండ్ ట్రస్ట్ అపెక్స్ కమిటీ విషయం కూడా చర్చించడం జరిగింది ఈ విషయంలో మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అన్ని విషయాలు త్వరలో సీఎం తో మాట్లాడి కుల సమస్యల విషయంలో కొండ మురళి తో మాట్లాడి కలిసి చర్చించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులను అభినందించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్20 (వాయిస్ టుడే) యువతకు, ప్రజలకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజా భవన్ కార్యాలయానికి వెళ్తూ ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో విజిబుల్ పోలీసింగ్, సైకిల్ పెట్రోలింగ్ చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందిని చూసి కారు దిగి వచ్చి, సైకిల్ పెట్రోలింగ్ ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా కానిస్టేబుల్ అయిన రమాదేవి, అశ్విని, మౌనికలను అభినందించారు. అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్ చేస్తూ యువతను గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు సమాజంలో జరుగుతున్న అగయిత్యాల గురించి తెలిపి, వారి భద్రత పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపి కేపివిరాజు, సిఐ సత్యనారాయణ, ట్రాఫిక్ సిఐ సైదయ్య, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌ని కలిసిన ఎంపీ వద్దిరాజు, మాజీ ఎమ్మెల్యే సండ్ర



హైదరాబాద్, సెప్టెంబర్20 (వాయిస్ టుడే): మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తన పెద్ద కుమారుడు భార్గవ్ వివాహానికి హాజరు కావలసిందిగా కోరుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఆహ్వానించారు. సండ్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రతో కలిసి శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ని కలిసి వివాహ మహోత్సవ ఆహ్వాన శుభపత్రికను అందజేశారు. సండ్ర కుమారుడు భార్గవ్ పెళ్లి చిద్విత సాయితో అక్టోబర్ 13వతేదీ ఆదివారం రాత్రి హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరుగుతుంది.



## సీఎం సహాయనిధికి ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ 5లక్షలు విరాళం

హైదరాబాద్, సెప్టెంబర్20 (వాయిస్ టుడే): ముఖ్యమంత్రి సహాయనిధికి తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రూ.5 లక్షల విరాళం అందచేసింది. జూబ్లీహి ల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్రె డ్డిని గురువారం కలిసిన సంఘం ప్రతినిధులు ఆయనకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.నర్సింహ్రావు, కార్యదర్శి పి. గోపాల్, కోశాధికారి కె. హుస్సేన్ వల్లి, సీనియర్ సభ్యుడు ఎం.దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.




## బావ తరంగాలు పుస్తకావిష్కరణ

**ఆవిష్కరించిన సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**

**బోడుప్పల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వాసులు**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 20 బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నివాసముండే రచయిత మధుమోహన్ ఉదయగిరి రచించిన బావతరంగాల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి జాతీయ ఉత్తమ సినిగేయ రచయిత అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ పాల్గొని మధుమోహన్ ఉదయగిరి రచించిన బావ తరంగాలు పుస్తకం ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ.తన జీవిత అనుభవాలను గుర్తు చేసుకుంటూ గుడిపాటి వెంకటాచలం,సిరివెన్నెల,వేటూరి వంటి వివిధ కవులు జీవితంలో వారు పడిన శ్రమ, వారు రాసిన కవిత్వాలు కథలు సమాజాన్ని ఎంతగానో ప్రతిబింబ చేశాయని అన్నారు.అలాగే ఈ పుస్తకం హృదయాన్ని మలుచుకునే విధంగా ఉంది అని అన్నారు.ఈ పుస్తకం ధారావాహికంగా ఉండాలని ఆశించారు.రచయిత మధుమోహన్ ఉదయగిరి మరిన్ని కవితలు పాటలు రాయాలని ఆకాంక్షించారు. అనంతరం పుస్తక రచయిత మధుమోహన్ ఉదయగిరి మాట్లాడుతూ.సమాజంలో ఉన్న రుగ్మతులు అసమానతలు గురించి ఎక్కువగా రాశానని, వాస్తవిక జీవిత అనుభవాలు, జీవితంలో తాను అనుభవించిన సంఘటనలు, ఉద్యమాలలో జరిగిన సంఘటనలు పుస్తకంలో రాశానని అన్నారు,ఈ సమాజానికి ఎంత ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన సుద్దాల అశోక్ తేజ మరియు కాలనీవాసులకు,ఈ పుస్తకం రాసేందుకు ప్రోత్సహించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ.మధుమోహన్ ఉదయగిరి మరిన్ని కవితలు పాటలు రాయాలని ఆకాంక్షించారు.



## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**బోడుప్పల్ రెండవ డివిజన్ లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం**

**పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 20 బోడుప్పల్: శుక్రవారం స్వచ్ఛత హి సేవ పక్షం రోజుల కార్యక్రమాల్లో భాగంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ యందు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలలో కమిషనర్ జి.రామలింగం హాజరై స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త వేరుచేయుట దాని అవశ్యకత అంశాలపైన అవగాహన కల్పించి స్వచ్ఛత పై ప్రతిజ్ఞను నిర్వహించారు. 2,12,13,23వ డివిజన్ల యందు పలు కాలనీలలో ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుట గురించి మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. మరియు కాలనీలలో పారిశుద్ధ్య శుభ్రత గురించి తెలియజేసి, కాలనీలను వివిధ డివిజన్ కార్పొరేటర్లు, కాలనీ వాసులు కలిసి శుభ్రం చేశారు. ఈ డివిజన్ లలో జరిగిన కార్యక్రమాలలో 2వ డివిజన్ కార్పొరేటర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, 13వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ళ అనిత యాదగిరి, 12వ వార్డ్ బొమ్మక్ కళ్యాణ్, 23 వ డివిజన్ కార్పొరేటర్ రసాల వెంకటేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ బి.నారాయణ రెడ్డి, కమలాకర్, హెల్త్ ఇన్స్పెక్టర్ వినోద్, జవాన్ శ్రీను, వార్డ్ ఆఫీసర్స్ శంకర్, హరిబాబు, స్వచ్ఛభారత్ మిషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మల్లేష్, మహేందర్, కాలనీ వాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేటీఆర్‌ని కలిసిన ఎం.ఆనంద్ కుమార్ గౌడ్

గోషామహల్ : సెప్టెంబర్ 20 ( వాయిస్ టుడే ) నందిని హిల్స్‌లో మాజీ మంత్రి , బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎమ్మెల్యే కేటీఆర్ ని గోషామాహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గోషామాహల్ నియోజకవర్గంలో కొన్ని అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎలా పని చేస్తున్నారో కేటిఆర్ కి వివరించారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని , నాయకులు , కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేటిఆర్ సూచించారని ఆనంద్ కుమార్ అన్నారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం తాను చేస్తున్న పనులను కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లానని.. నిత్యం ప్రజల్లో ఉంటూ , వారికి అండగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. ఆనంద్ కుమార్ గౌడ్ అంటేనే కష్టపడే తత్వం ఉన్న నాయకుడు అని కేటీఆర్ కొనియాడారు. ఆనంద్ కుమార్ గౌడ్ ను ప్రజా పోరాటంలో ముందుకు వెళ్లాలని... వెనుక తాను ఉంటానని కేటీఆర్ హామీని ఇచ్చారని పేర్కొన్నారు. భవిష్యత్ లో తగిన గుర్తింపు దక్కుతుందని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ను తన భుజాన మోస్తూ ముందుకు వెళు న్నట్లు ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కేటిఆర్ కి ఆనంద్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



# మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్‌ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా ఆవుల రామారావు నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్20( వాయిస్ టుడే ప్రతినిధి) మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గా కోదాడ కు చెందిన ఆవుల రామారావు నియామకం అయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని అపెక్స్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో జరిగిన సమావేశంలో అపెక్స్ కౌన్సిల్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ గా నియమించినందుకు గాను పెద్దలు వద్దిరాజు రవిచంద్ర,బి ప్రకాష్, శ్రీ విఠల్,జోగు రామన్న , పూటం పురుషోత్తమరావు కు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రంలో ఉన్న 50 లక్షల మంది మున్నూరు కాపులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి మున్నూరు కాపు కులస్తులను అధిక సంఖ్యలో గెలిపించుకొనుటకు కృషి చేస్తానని నన్ను ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా నియమించినందుకు అపెక్స్ కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.





## వడ్డెర సంఘం నాయకులకు అన్యాయం: వేముల యాదయ్య

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 20 (వాయిస్‌టుడే): రహమత్ నగర్ గత 40 సంవత్సరాలుగా క్వారీ స్థలంలో రాళ్లు కొట్టుకుంటూ జీవించే వడ్డెర సంఘానికి తమకు ముఖ్యమంత్రి గా ఎన్టీఆర్ రామారావు ఉన్న సమయంలో 9 ఎకరాల 16 గుంటలు కేటాయించారని, అనంతరం ప్రభుత్వాలు నాయకులు మారడం వలన తమకు తీరని అన్యాయం జరుగుతోందని తెలంగాణ వడ్డెర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేముల యాదయ్య ఆగ్రహం వ్యక్తం చేశాడు. పి జనార్దన్ రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో సైతం తమకు భూమిని కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారన్నారు. అనంతరం ఎమ్మెల్యే మగంటి గోపీనాథ్ రాకతో క్వారీలో నివసిస్తున్న వారిని కాళీ చేయాలని, వారందరికీ ఇల్లు కట్టిస్తామని చెప్పడంతో తాము కాళీ చేసామని ఆయన పేర్కొన్నాడు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తన తప్పును తెలుసుకొని వడ్డెరలకి ఇచ్చిన వాగ్దానం నిలబెట్టకపోతే ప్రజల తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిలుక మధుసూదన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్20 (వాయిస్ టుడే) గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నన్ను నమ్మి గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. నాపై మార్కెట్ కమిటీని బాధ్యత పెట్టినందుకు వ్యవసాయ మార్కెట్ ను మరింత అభివృద్ధి చేస్తానని, రైతులకు సరైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తనను నమ్మి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## కొండాపూర్ డివిజన్ మార్తండనగర్‌లో ఘనంగా గణనాథుని పూజలు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలో ని మార్తాండనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునికి నవరత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజ్, అంజలి



యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మండప వినాయక లడ్డు వేలం పాట లో 1,72000రూపాయలకు కానిశెట్టి మల్లయ్య మార్థండ నగర్ దక్కించుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ గణపతి ఉత్సవం నవరాత్రులు చాలా కనుల పండుగ జరుపుతామని ప్రతి సంవత్సరం ఈ గణపతి పండుగను వైభవంగా ప్రత్యేక పూజలతో ముఖ్యంగా మహిళలు ఈ నవరాత్రులలో కుంకుమార్చన హెూమాలను పిల్లలు పెద్దలతో కలపుకుని పండుగ వాతావరణం లో జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వాసాల వెంకన్న, మంగలారం తిరుపతి, పెరక రమేష్, వాసాల రాజు, ప్రసాద్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ చౌదరి, రజినీకాంత్ , అక్షయ్ కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐ రూ. 87,100 కు దక్కించుకున్న కోటిలింగాల నాగేష్



కుత్బుల్లాపూర్ :సెప్టెంబర్ 20(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్ లో బాల్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ గణేష్ లడ్డు వేలం పాటలో కోటిలింగాల నాగేష్ 87,100 రూపాయలకు సొంతం చేసుకున్నారు.

# జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు అందజేయాలి

### ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా డిమాండ్



వరంగల్ ( వాయిస్ టుడే) సెప్టెంబర్ 20: పనిచేసే జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందజేసే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల విజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్ అధ్యక్షతన శుక్రవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి కిందటి జూన్ వరకు పూర్తి కాగా ఐఅండ్ పీఆర్ అధికారులు ఈ నెల 30 నాటికి రెనివల్ చేశారన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను జారీ చేసే ప్రక్రియ ఇప్పటికే మొదలెట్టాల్సి ఉండగా నేటికీ జాప్యం చేస్తున్నారని అన్నారు. కొన్నేండ్లుగా వివిధ పత్రికలు, చానల్స్ లో పనిచేస్తున్న జర్నలిస్టులు అక్రెడిటేషన్ కోసం ఎదురు చూస్తున్నారనీ, ఈ నెల చివరి నాటికే కాల పరిమితి ముగుస్తున్నందున వెంటనే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరువ చూపి కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర, జిల్లా అక్రెడిటేషన్ కమిటీల సమావేశాలు నిర్వహించి అభిప్రాయాల మేరకు ప్రక్రియ ప్రారంభించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రాల జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించడాన్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వెంటనే స్థల సేకరణ చేయడానికి రెవిన్యూ శాఖ అధికారులకు నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు.వరంగల్ నగరం దేశాయిపేట ప్రాంతంలో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలన్నారు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువ చూపాలని కోరారు. ఈ డిమాండ్ లో సాధనకై త్వరలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇన్చార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యసాధనలో జర్నలిస్టులు ఐక్యంగా కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొట్ల స్వామి దాస్, ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, బోనాల సాంబయ్య, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## ఈ శ్రీ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు తడిచెత్త, పొడి చెత్త అవగాహన కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే) సెప్టెంబర్ 20: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం లో భాగంగా వరంగల్ మహానగర పాలక సంస్థ మరియు ఐటీసీ వావ్, ఈ శ్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 34వ డివిజన్ శివనగర్ లోని ఏకశిల డిజి హై స్కూల్ పాఠశాల నందు శుక్రవారం నాడు విద్యార్థులకు వావ్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ పవన్ తడి,పొడి మరియు హానికారకమైన చెత్త గురించి వివరించి వాటిని వేరు చేయడం వలన కలిగే ప్రయోజనాలను, కలిపి వెయడం వలన జరిగే అనర్థాల గురించి విద్యార్థుల కు వివరించడం జరిగింది. అదే విధంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ నీ వాడడం వలన కలిగే అనర్థాల గురించి వివరించి విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది..ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల నుండి శివనగర్ చౌరస్తా వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్తానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ లింగాల కుమారస్వామి, పాఠశాల డైరెక్టర్ కొండల్ రెడ్డి,శానిటరీ జవాన్స్ కుమార్, సురేందర్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఆర్పి లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎంకు ఆధునిక పరికరాలు అందించనున్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

### - జిల్లా కలెక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 20: జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో శుక్రవారం నాడు నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఎంజీఎం సూపరిండెంట్ మురళీ, ఆర్ఎంవో మురళీ , పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం సమ్మయ్య తో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలు అంశాల పై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశం లో సిఎస్ఆర్ పనుల కింద వైద్య పరికరాల సరఫరా చేయుటకు పవర్ గ్రీడ్ ముందుకు వచ్చిందని అందుకు గాను జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఇందులో భాగంగా ఎంజీఎం ఆసుపత్రి లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కావలసిన పరికరాల వివరాల నివేదికలు సమర్పించవలసిన దిగా ఎంజీఎం సూపర్ డెంట్ మురళీ ని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణా, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, పవర్గ్రీడ్ జూనియర్ ఇంజినీర్ సీహెచ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో సత్తా చూపుతున్న బుడుతడు



వాయిస్ టుడే తొర్రూర్ 20: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండల వాసి సత్తా చాటాడు. తాజాగా వరంగల్ లో తొమ్మిదవ జాతీయస్థాయి షోటో కాన్ కరాటే ఛాంపియన్షిప్ – 2024 పోటీలు జరిగాయి. మండలానికి చెందిన ఆకుతోట కార్తికేయ ఈ పోటీల్లో ఆరెంజ్ బెల్ట్ కట్ ఆఫ్ విభాగంలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగే కరాటే పోటీల్లో పాల్గొనీ మళ్లీ గోల్డ్ మెడల్ సాధిస్తాడని అతని కోచ్ యాకూబ్ పాష తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, కోచ్ యాకూబ్ పాషను నిర్వాహకులు అభినందించారు. ఈ సందర్భంగా తండ్రి ఆకుతోట సంతోష్ బాబు మాట్లాడుతూ చిన్నతనంలోనే పిల్లలకు కరాటేలో కోచింగ్ ఇవ్వడంతో ఆత్మరక్షణకు కరాటే విద్య దోహదపడుతుందని, పాఠశాల స్థాయి నుంచే కరాటే పై శిక్షణ అవసరమని నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పండ్లు పంపిణీ

వాయిస్ టుడే తొర్రూర్ 20: మండలంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల అంబేద్కర్ నగర్ పాఠశాలలో వాసవి క్లబ్ సరస్వతీ గ్రూప్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రీన్ బోర్డ్స్,కంబాక్స్ ,నోట్ బుక్స్,మరియు పండ్లను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు వి. సరిత అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ , గంప సాంబమూర్తి ,రీజియన్ చైర్ పర్సన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ ఐపిసి రామ.ఉపేందర్,వాసవి క్లబ్ సరస్వతి అధ్యక్షులు మచ్చ సోమయ్య,కోశాధికారు ఇల్లందుల శ్రీనివాస్,గంగిశెట్టి రమేష్ కుమార్,మరియు పాఠశాల ఉపాధ్యాయులు పి.సునీత పి.ప్రవీణ్ ఆర్. శిరీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగులకు తోడ్పాటునందించాలి

### మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి. నరహరి



కరీంనగర్ సెప్టెంబర్ 20(వాయిస్ టుడే)సమాజం లో ఉన్నటువంటి మానసిక వికలాంగులకు మనవంతుగా తోడ్పాటునందిస్తూ ఇతరులకు స్ఫూర్తి నివ్వాలని మధ్యప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కమీషనర్ పరికిపండ్ల నరహరి సూచించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాల ను శుక్రవారం నరహరి సందర్శించారు.పాఠశాల విద్యార్థులు పూల బొకే తో వారికి స్వాగతం పలికారు.వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి సహకారం తో పాఠశాలకు సంబందించిన సామాగ్రి కోసం అవసరమైన 30 వేల చెక్ ను పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కు అందించారు.ఉద్యోగ రిత్యా మధ్యప్రదేశ్ లో విధులు నిర్వహిస్తున్న నరహరి పెద్దపెల్లి జిల్లా బసంత్ నగర్ వాస్తవ్యులు. పెద్దపెల్లి నుండి హైదరాబాద్ కు వెళుతున్న క్రమంలో పాఠశాల ను సందర్శించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరహరి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటుగా వేరే జిల్లాల్లో కూడా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజమైన సహాయార్థులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకొస్తున్న ఫౌండేషన్ కు సహాయ, సహకారాలు అందిస్తున్నవారికి అభినందనలు తెలిపారు. మానసిక వికలాంగులకు సేవలు చేయడమే కాకుండా వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ, సమాజానికి అవసరమయ్యేలా తీర్చిదిద్దేలా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి వారికోసం ట్రస్ట్ ను ఏర్పాటు చేసి గొప్ప కార్యక్రమం చేస్తున్న నిర్వాహకులకు ధన్యవాదములు తెలిపారు. ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే ఫౌండేషన్ ద్వారా సహకరించడానికి ఏల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.ఆలయ ఫౌండేషన్ సిఈఓ తీట్ల రమేష్, మిట్టపెల్లి రాజేందర్, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి,బొంతల కళ్యాణ్ చంద్ర,శేఖర్, ఉమేశ్వర్, పరికిపండ్ల రామ్, తాజోద్దిన్,ఆసంపెల్లి నాగరాజు,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,దేవ వినోద్ రెడ్డి,సుమంత్,పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ద్వారా చిన్నారులకు మనోవికాసం






## బాలికల వసతి గృహం సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

హుజూరాబాద్ సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం సభ, పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో శుక్రవారం శుభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం చేసిన కలెక్టర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రవి, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, సిడిపిఓ సుగుణ, తహసిల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు. అలాగే హుజురాబాద్ లోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, కేసి క్యాంప్ లోని బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు ఉంటున్న గదులను పరిశీలించారు. విద్యార్థులకు ఇస్తున్న ఆహారం మెనూ, వసతుల గురించి వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవో రమేష్ బాబు,తహసిల్దార్ ఎంపీడీవో ఉన్నారు.



## మస్జిదే అమర్ కేసిసి క్యాంప్ హుజురాబాద్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

హుజూరాబాద్ సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణములోని కే సి సి క్యాంప్ ఆవరణములో మస్జీదే అమర్ నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం రోజు నమాజు తర్వాత హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రాస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగాయి. శుక్రవారం మస్జిదే అమర్ కు నమాజ్ కు వచ్చిన ముస్లిం సోదరుల సమక్షంలో కెసిసి క్యాంపు ఆవరణములో ఉంటున్న ముస్లిం సోదరులను మస్జిద్ అమర్ నూతన కార్యవర్గానికి అందరూ అభిప్రాయముతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మహమ్మద్ ఆబిద్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ దావత్ అలీ సిద్ధి, జనరల్ సెక్రెటరీ గా మహమ్మద్ ఇమ్రాన్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ ముజాహిద్, ట్రెజరర్ గా మొహమ్మద్ అఫ్జల్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రహీం, మహమ్మద్ దావూద్ అలీ ఫాజిల్, మొహమ్మద్ జావిద్, మహమ్మద్ హర్షత్, మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ షాహి నవాజ్, మొహమ్మద్ ద్ సోహెబ్ ను ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం శుక్రవారం రోజు హుజురాబాద్ డివిజన్ మసీద్ అండ్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సమక్షంలో ఈ నూతన కార్యవర్గం ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి చైర్స్ (చిన్న కుర్చీలు) వితరణ

జమ్మికుంట సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి మోత్కులగూడెం గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కుర్చీల వితరణ కార్యక్రమం చేపట్టారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ 82% పోలింగ్ శాతం వచ్చిన వారికి నగదు పారితోషకం ఇస్తానని చెప్పిన మాట ప్రకారం నిన్న ఇవ్వడం జరిగింది, అట్టి రూపాయలని శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారి విద్యార్థుల కోసం కుర్చీలు కొని పాఠశాలకు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధ్యక్షులు ఆకుల కిషన్, రావుల మైపాల్, పొనగంటి రవికుమార్ (PJR)లు కలిసి అందించారు, వారిని పాఠశాల కమిటీ బృందం ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, శ్రీలం శ్రీనివాస్, బచ్చు శివకుమార్ , ఆకుల పోచయ్య, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, గుండా ప్రవీణ్ మరియు ప్రధాన ఆచార్యులు గుడికందుల సుదర్శన్ వారిని ఘనంగా సన్మానించారు.

## అంగన్వాడి కేంద్రంలో ఎనిమియ నిర్ధారణ పరీక్షలు

### అంగన్వాడి కేంద్రాలను సద్వినిగం చేసుకోవాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 20: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు మంచి పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అన్నారు. అంగన్వాడి కేంద్రాలను బాలింతలు గర్భిణీలు సద్వినిగం చేసుకోవాలని సూచించారు. పోషణ మాసం లో భాగంగా ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాన్ని బోయినపల్లి మండలం రామన్న పేట లోని అంగన్వాడి కేంద్రం లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. అలాగే గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు వారి పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రంలో దొరికే ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని,ప్రతినెల పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్త శాతం తక్కువ ఉన్న వారు మందులు, పండ్లు, డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శశికుమార్ , కార్యదర్శి షాబానా, ఏఎన్ఎం వరలక్ష్మి , ఆశ అనిత, మధుకర్, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ రాధిక , పాఠశాల ఉపాధ్యాయులు ,బాలింతలు గర్భవతులు చిన్నారులు ఉన్నారు.

## నాగిళ్ళ సుధాకర్ కుటుంబానికి బోడ స్వామి పరామర్శ

### ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల సెప్టెంబర్ 20( వాయిస్ టుడే): మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఒకటో వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త నాగిళ్ల సుధాకర్ అకాల మృతి పట్ల ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా చైర్మన్ బోడ స్వామి వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యుల్ని ఓదార్చి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. పరామర్శించిన వారిలో టీపీసీసీ సభ్యులు మేడి నరేష్ ఐ మీడియా సీఈవో శంకు యాదవ్ అమరార పు తిరుమలేష్ నూతి సైదులు ముదిరాజ్, రుద్రవరం సహదేవులు, మేడి మహేష్ తదితరులు ఉన్నారు.





## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 20: వరంగల్ తూర్పు నియోజకవర్గం మిలాద్-ఉన్-నబి సందర్భంగా హెడ్ పోస్ట్ ఆఫీస్ ఫ్లవర్స్ మర్చంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా కొండా మురళీధర్ రావు హాజరై నారు.ఈ సందర్భంగా ఫ్లవర్ మార్చెంట్ అసోసియేషన్ వారు మాజీ ఏమ్మెల్సీ కొండ మురళీధర్ ను గజమాలతో సాదరంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని అయన ప్రారంభించగా అన్నదాన కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## పాములను బందించిన వ్యక్తి పై వైల్డ్ లైఫ్ కేసు నమోదు చేసిన ఫారెస్ట్ అధికారులు



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 20: వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామానికి చెందిన సయ్యద్ యాకుబ్ డెస్మెంటల్ చేసిన వరంగల్ బస్ స్టాండ్ లో రెండు కోరలు తీసిన నాగుపాములను అక్రమంగా కలిగి ఉండి, వాటితో విన్యాసాలు చేపిస్తూ ఆడిస్తు ప్రజలను ఆకర్షిస్తూ డబ్బును వసూలు చేస్తుండగా జిల్లా ఫారెస్ట్ అధికారులు అతన్ని అదుపులోకి తీసుకుని, విచారించి, WLP Act- 1972 కింద వైల్డ్ లైఫ్ కేసు నమోదు చేసి, రిమాండ్ కోసం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం జరిగిందని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీఫ్ వైల్డ్లైఫ్ వార్డెన్ అనుమతి లేకుండా నిర్బంధంలో ఉన్న ఏదైనా వన్యప్రాణులను అక్రమంగా స్వాధీనం నేరమని, WLP Act- 1972 నిబంధన ప్రకారం వారిపై కేసులు ఉంటాయని అయన అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తు వన్యప్రాణులను ప్రతిఒక్కరూ కాపాడాలని జాగృతం చేస్తున్నామన్నారు.. ఎవరైనా వన్య ప్రాణులను సంహరించే ప్రయత్నం చేసినా, వాటికి హాని కలిగించినా కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది సాంబు, డబ్ల్యూజీఎల్, శ్రీను, ఎఫ్‌బీఓ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత దళిత బంధు నిధులు మంజూరు చేపించండి

### నిధుల మంజూరు కొరకు కృషి చేస్తాను: ప్రణవ్ బాబు



జమ్మికుంట సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు జమ్మికుంటలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్‌కి రెండో విడుత దళిత బంధు నిధులు విడుదల చేయాలనీ వినతిపత్రం ఇచ్చారు దళిత బందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సాధన సమితి సభ్యులు. జమ్మికుంట లో వొడితల ప్రణవ్ ను కలిసిన దళిత బంధు కాంగ్రెస్ పార్టీ సాధన కమిటీ మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు వినతిపత్రం ఇచ్చారు. తొందరగా నిధులు విడుదల చేయాలనీ వారు కోరారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ మీ సమస్య ను ముఖ్యమంతి రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రులు దృష్టికి తీసుకొని వెళ్లి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని వారికీ హామీ ఇచ్చారు.వొడితల ప్రణవ్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర ఇంచార్జ్ అట్రాసిటీ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్, సుంకరి రమేష్, గూడెపు సారంగ పాణి,పుల్లూరి స్వప్న- సాధనందం బోయిని రాజకుమార్, అకినపల్లి సుజాత- భద్రయ్య రాచపల్లి సథయ్య చిలుముల వసంత- రామస్వామి సాలిగంటి సతీష్ బోయిని అంకుస్ నాగిల్ల ఓంకార్ కొండ్రు బిక్షపతి బండారి శంకర్ బత్తుల లక్ష్మణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## జమిలి ఎన్నికల విధానాన్నికేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు

### ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం....

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట:జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గురువారం ఒక ప్రకటనలో అన్నారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.



## 7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా అవగాహన కల్పించిన ఏసీడీపీఓ

ముదిగొండ మండలం సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : 7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మైత్రి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఏసీడీపీఓ శారద శాంతి మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికలకు రక్త హీనత లక్షణాలు,కారణాలు, నివారణపై అవగాహన కల్పించారు.పోషణ మాసం సందర్భంగా సమతులాహారం గురించి, బి.ఎం.ఐ, ఎత్తుకు తగ్గ బరువు,ఆ వయస్సు లో ఎంత ఎత్తు,బరువు ఉండాలి అనే విషయం గురించి తెలియజేసారు..విటమిన్ ఎన్ని రకాలు, ఏ విటమిన్ లోపం వల్ల ఏ ఏ జబ్బులు వస్తాయి రాకుండా ఎలాంటి ఆహార పదార్థాలు తినాలి అనే విషయం గురించి చెప్పటం జరిగింది.. పీరియడ్స్ టైం లో ఉపయోగించే శానిటరీ నాప్కిన్స్ గురించి బాలికలకు తెలియజేయటం జరిగింది..ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఐసీడిఎస్ బి గోపమ్మ, అంగన్వాడీ టీచర్లు, షేక్ షహనాజ్ బేగం, శోభ, గ్రామ దీపిక కొట్టె సుభాషిణి, సైన్స్ టీచర్ కవిత తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీని కలిసిన డి.ఎస్.పి



అనంత పురం సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : ఇటీవల అనంతపురం రూరల్ డీఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన టి.వెంకటేశ్వర్లు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.నియోజకవర్గంలో శాంతి భద్రతలే తమకు ముఖ్యమని.. పార్టీలకు అతీతంగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నీ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## దులీప్‌ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ లను తిలకించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఆర్డిటి డైరెక్టర్ మాంచో ఫెర్రర్



అనంతపురం, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): దులీప్‌ట్రోఫీలో భాగంగా అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఆఖరి రౌండ్‌కు సంబంధించి ఇండియా ఏ, సీ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఆర్డిటి డైరెక్టర్ మంచో ఫెర్రర్ తిలకించారు. శుక్రవారం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను ముందుగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని గ్రూప్ ఫోటో దిగారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మ్యాచ్ ల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఏసీఏ త్రీమెన్ కమిటీ సభ్యులు మాంఛోఫెర్రర్ జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది. అనంతరం కాసేపు ఏ గ్రౌండ్ లో ఇండియా ఏ, సీ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తిలకించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో వసంత బాబు, ఏపీసీఏ ప్రెసిడెంట్ ప్రకాష్ రెడ్డి, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, రంజీ క్రికెటర్ షాబుద్దీన్, డిఎస్డిఓ షఫీ, తహసిల్దార్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జి రెడ్డి: పి.డి.ఎస్.యు

భద్రాచలం, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): ఈనెల 30 న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే బహిరంగ సభని జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు. భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ విద్యార్థులను కోరారు. విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జి రెడ్డి అని ఆయన అన్నారు. భారత విద్యార్థి ఉద్యమాలకు పి.డి.ఎస్.యు. దిక్సూచిలా నిలిచిందని అన్నారు. డిగ్రీ కాలేజీలో శుక్రవారం పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ ఆవిష్కరణ, సదస్సు నిర్వహించారు. విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం పిడి ఎస్ యు ఉడుమించిందనీ పేర్కొన్నారు. శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పి డి ఎస్ యు పోరాడిందని అన్నారు. పి.డి. ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,కోలాశంకర్,రంగవల్లి, చేరాలు,రమణయ్య, సాంబయ్యలు తమ వేడి నెత్తురు ను ధార పోశారని గుర్తు చేశారు. పి డి యస్ యూ ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని వారు తెలిపారు. ఈ క్రమంలో 50 ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పి.డి. ఎస్.యు. పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో PDSU పట్టణ నాయకులు. ఆలం సంజు,కేసరి సాయి ,ప్రవీణ్ ,ఇర్ఫా బాలు , భవాని, శ్రీహజ , వైష్ణవి ,నవ్య ,శైలజ పాల్గొన్నారు.



# వసతి గృహాలలో సదుపాయాలకు ప్రాధాన్యత

### సీఏస్ఆర్ కింద అభివృద్ధి పనులు : కలెక్టరు ప్రశాంతి



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): సంక్షేమ వసతి గృహాలలో "సి ఎస్ ఆర్" కింద వసతుల కల్పన పై దృష్టి కేంద్రీకరించనున్నట్లు, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు అంచనాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో సంక్షేమ, పరిశ్రమల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సి ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల ప్రస్తుత పరిస్థితి, చేపట్టవలసిన పనులు, అందుకు అనుగుణంగా సిద్దం చేసిన ప్రతిపాదనలు పై వసతి గృహాల వారీగా సమీక్షించారు. నివాస యోగ్యంగా లేని, శిథిలావస్థ స్థితిలో ఉన్న వసతి గృహాలను వేరొక చోటకు మార్పు చెయ్యాలన్నారు. మరమ్మత్తులు, మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం వసతి గృహాల వారీగా పనుల పై సమీక్షించినట్టు చెప్పారు.ఆయా పనులను కార్పొరేట్ సామాజిక బాధ్యత తో స్థానికంగా ఉండే పరిశ్రమల ఆధ్వర్యంలో చేపట్టడానికి పరిశ్రమల శాఖ, ఫాక్టరీస్ శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ చెందిన వసతి గృహాలు కడియం (బాలికల )బాలుర వసతి గృహాలు రంగంపేట , దుద్దుకూరు, నల్లజర్ల , కానూరు, తాళ్లపూడి లలో చేపట్టవలసిన పనులకు సంబంధించి వివరాలు అందచేశారు. అదే విధంగా బీసీ సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి రాజమండ్రి బాలుర రాజమండ్రి పట్టణ ప్రాంతంలోని బిసి కాలేజీ బాయ్స్ హాస్టల్, నిడదవోలు బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్, కానూరు బేసి గర్ల్స్ హాస్టల్ లలో ప్రతిపాదించిన పనులు వివరించారు. రాజానగరం బాలుర , కోరుకొండ బాలికల కాలేజీ వసతి గృహాలను వేరొక భవనంలోకి మార్పు కు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశికాల ఆవరణలోని బాయ్స్ గర్ల్స్ హాస్టల్ గోకవరం బాయ్స్ హాస్టల్ పరిధిలో చేపట్టవలసిన పనులని అధికారులు తెలిపారు. జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా పరిశ్రమల, పరిశ్రమల తనిఖీ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, సమగ్ర వివరాలు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్ . అప్పలకొండ, పరిశ్రమంలో సహాయ సంచాలకులు పి.. ప్రదీప్ కుమార్, జిల్లా ఫ్యాక్టరీస్ తనిఖీ అధికారి జి. స్వాతి, సంక్షేమ అధికారులు కే ఎస్ జ్యోతి, ఎమ్ సందీప్, బి. శశాంక తదితరులు పాల్గొన్నారు.



## 45.170 కేజీల గంజాయి పట్టివేత

భద్రాచలం, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): అక్రమంగా తరలిస్తున్న గంజాయి ని అధికారులు పట్టుకున్నారు. ఒరిస్సా రాష్ట్రం నుండి రాజస్థాన్ కు ఈ గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం ! ఖమ్మం డి సి జనార్ధన్ రెడ్డి, ఏసి గణేష్ ఆదేశాల మేరకు శు క్రవారం భద్రాచలం లోని ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ బృందం కాపుకాసి ఈ గంజాయిని పట్టుకున్నారు. అటు వైపుగా వస్తున్న వాహనాలను తనిఖీ చేయగా ఈ గంజాయి పట్టుబడినట్లు అధికారులు తెలిపారు. ఒరిస్సా నుంచి రాజస్థాన్ కి కారులో ముఖేష్ మిర్ధ, గుజ్జర్ శ్రీరామ అను వ్యక్తులు 45.170Kgs ఎండు గంజాయిని తరలిస్తూ వాహన తనిఖీల్లో అధికారులకు పట్టుబడ్డారు. తనిఖీలలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, హనుమంతరావు, వెంకట్, విజయ్ కుమార్ పాల్గొన్నారు. రెండు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 11.30 లక్షలు ఉంటుందని అంచనా.



## గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా మహా ప్రసాదం లడ్డూ వేలంలో 20116 వేలకు లడ్డూను దక్కించుకున్న తుమ్మల బాలరాజు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: క్లాసిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 13 రోజులు విశేష పూజలు ఘనంగా గణేష్ నిమజ్జన ఉత్సవం.యాదగిరిగుట్ట పాత గుండ్లపల్లి ఆరో వార్డు లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో లడ్డూ వేలం పాట పోటాపోటీగా సాగింది 20116 వేలకు గణేష్ మహా ప్రసాదం లడ్డూను దక్కించుకున్న తుమ్మల బాలరాజు కుటుంబ సభ్యులు.వారికి క్లాసిక్ యూత్ ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి మహా ప్రసాదం లడ్డూను అందజేశారు..ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మెట్టు మహేష్,ఉత్తేజ్ గౌడ్, ప్రవీణ్,సందీప్ సురేష్ ,సాయి కిషోర్ ,చరణ్ భాను,చంద్రవంశీ, వినయ్ సాయి, స్వీజన్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకాన్ని పొందిన విద్యార్థినికి అభినందనలు: మురిగిపూడి ట్రస్ట్



నెల్లూరు, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): స్థానిక స్టోన్ హౌస్పేట బి.వి.ఎస్. నగర పాలక బాలికల ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న తుమ్మల పూజిత ఇటీవల భూటాన్ లో జరిగిన అంతర్జాతీయ ఆట్యా - పాట్యా క్రీడలో బంగారు పతకం సాధించినందుకు మురిగిపూడి ట్రస్ట్ అభినందించింది. ఈ విజయం మున్సిపల్ పాఠశాలకు ఎంతో గర్వకారణమని మున్సిపల్ కమిషనర్ కూడా ఈ విద్యార్థిని అభినందించడం జరిగిందని పేర్కొంటూ విజేత పూజితని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని మురిగిపూడి ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్ పేర్కొన్నారు.

## ఖానాపురం సెక్రటరీలకు వీడ్కోలు - స్వాగత కార్యక్రమం



ముదిగొండ మండలం సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో బదిలీపై వెళ్తున్న గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎం భాగ్యలక్ష్మి కి గ్రామ మాజీ సర్పంచ్ మాలోజి గోవింద్ ఉష, నాయకులు పసుపులేటి వెంకట్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించి వారికి శాలువాతో సత్కరించి పూల బొకేతో వీడ్కోలు పలికారు.. ఈ సందర్భంగా కార్యదర్శి గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.. అనంతరం అదే గ్రామానికి నూతనంగా విచ్చేసిన గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగ శ్రీ ని సైతం శాలువాతో సత్కరించి పూల బొకేతో స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



## పచ్చని భద్రాద్రినే గ్రీన్ భద్రాద్రి లక్ష్యం

భద్రాచలం, సెప్టెంబర్ 20 (వాయిస్ టు డే ) భద్రాద్రి పట్టణం ను పచ్చని భద్రాద్రి గా మార్చడమే గ్రీన్ భద్రాద్రి లక్ష్యం అని అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు అన్నారు. శు క్రవారం చర్ల ప్రధాన రహదారి వెంట గ్రీన్ భద్రాద్రి సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భం గా గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలు గా గ్రీన్ భద్రాద్రి సంస్థ పట్టణం లో విస్తృతం గా మొక్కలు నా తెలిపారు. స్థానిక ప్రముఖుల, దాతల సహకారంతో భద్రాచలం పట్టణంలోని అన్ని కాలనీలలో, రహదారుల వెంట వేలాది మొక్కలు నాటినట్లు చెప్పారు. వాటిని సంరక్షించి పెద్ద వృక్షాలుగా మార్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి పామరాజు తిరుమలరావు, జాయింట్ సెక్రటరీ పూసం రవికుమారి, మాజీ అధ్యక్షులు బోనాల సూర్యనారాయణ, బెల్లంకొండ రాంబాబు, మహిళా కార్యదర్శి తుమ్మల రాణి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

వాయిస్ టుడే సెప్టెంబర్ 20 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని శ్రీ సాయిశివ ఫర్టిలైజర్స్ ఎరుల దుకాణాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఫర్టిలైజర్స్ దుకాణంలోని ఎరువులు, విత్తన విక్రయ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డిని శ్రీ సాయిశివ ఫర్టిలైజర్స్ యజమాని, బీఆర్ఎస్ నేత చేతిరెడ్డి సందీప్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ మేరకు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా షాపుల యాజమాన్యాలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు అధైర్యపడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే పల్లా తెలిపారు. అయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంటి, ఏరోళ్ల రామచంద్రం, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ మల్లారెడ్డి, పుల్ల రవి,బుట్టి శ్రీను, ఎలుగల సంపత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కివినతి

## ఆరోగ్యమిత్రల డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలి

## కనీస వేతనం ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 20 2024 (వాయిస్ టుడే) : తెలంగాణ యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ తెలంగాణ యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని ఎంతో కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా నేటి వరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. ఆరోగ్యమిత్రలు కోరుకున్న విధంగా డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కేడర్ గా మార్చి జీఓ నెం.60 ప్రకారం రూ.22,750/-లు వేతనం చెల్లించాలని విజ్ఞప్తులు చేశారు. కానీ సమస్య పరిష్కారం కాకుండా కాలయాపన జరగడంతో తేది: 06-08-2024న సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తర్వాత వివిధ రూపాల్లో ఉద్యోగులు ఆందోళన చేయడం జరిగింది. ఆరోగ్యమిత్రలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.సమ్మె నోటీస్ ఇచ్చినా చలనం లేకపోవడంతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని భావిస్తున్నారు. సమ్మె నోటీస్ గడువు 45 రోజులు వరకూ ఉంటుంది. అప్పటిలోగా పరిష్కారం చేస్తారని ఆరోగ్యమిత్రలు ఆశించారు. గత 6 మాసాలుగా ప్రభుత్వం చుట్టూ తిరిగినా ఫలితం కనిపించని పరిస్థితుల్లో అనివార్యంగా తేది: 18-09-2024 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యమిత్రలు సమ్మె చేయాలని నిర్ణయించుకున్న విషయాన్ని తెలియజేస్తున్నాం. సమ్మె జరగడానికి ప్రభుత్వ కాలయాపనేనని భావిస్తున్నాము. ఇప్పటికైనా ఆరోగ్యమిత్రల డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతున్నాము.జీఓ నెం.60 ప్రకారం వేతనం రూ.22,750/-లు తక్షణమే అమలు చేయాలి,ఆరోగ్య మిత్రల జీతభత్యాలు ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్ట్ ద్వారా చెల్లించాలి. కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలి, రాబోయే పిఆర్ సిలో కనీస వేతనం రూ.35,000/-లతో పాటు టిఏ, డిఏ సౌకర్యం కల్పించాలి, 16 సం?ల నుండి పిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యమిత్రలను తిరిగి పిహెచ్సిలో నియమించాలి. ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలి, షట్లింగ్ విధానాన్ని రద్దు చేయాలి, విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా కల్పించాలి, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ, ఆరోగ్య మిత్ర యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పారిపెల్లి మల్లేష్, నానయ్య, అనిత, సరిత, ఉపాధ్యక్షులు రవీందర్, వెంకటేష్ సహాయ కార్యదర్శులు వసంత, సదానందం సలహాదారులు సభ్యులు జయసుధ, సౌందర్య, కవిత, లత, భాగ్యలక్ష్మి, రాణి, రాజేశ్వరి, శారదా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

## పెరికవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: వరంగల్ నగరంలోని పెరిక వాడలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (రైల్వే గేట్) విద్యార్థి సిద్ధార్థ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి సిద్ధార్థ ను, శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సృజనను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు జిల్లా నుంచి జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. రైల్వే గేట్ ఫిజికల్ డైరెక్టర్ గా సృజన బాధ్యతలు తీసుకున్న అనతి కాలంలోనే విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు తీసుకెళ్లడం, రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యేలా కృషి చేసిన తీరు అభినందనీయమని కొనియాడారు. రైల్వే గేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల క్రీడాభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని, కృషి చేస్తామని హెచ్ఎం తెలిపారు. అనంతరం ఫిజికల్ డైరెక్టర్ సృజన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23 తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు జరగనున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో రైల్వే గేట్ పాఠశాల నుండి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యేలా శ్రమిస్తానని తెలిపారు. క్రీడాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మరియు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ బాధ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 23న బ్లాక్ డే పాటిద్దాం నాలుగు లేబర్ కోడ్ పత్రాలను దగ్ధం చేద్దాం

## టిఎన్టియుసి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 20 2024 (వాయిస్ టుడే) : కేంద్ర ప్రభుత్వం 2019లో వేతనాలు 2020లో అయ్యర్ కోడ్ ఓ ఎస్ హెచ్ కోడ్ సామాజిక భద్రత కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించింది. అంతకుముందున్న 29 కార్మిక చట్టాలన్నీ రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాసింది విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు కొమ్ము కాసింది గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మనం అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేస్తూనే ఉన్నాం కావున 2024 సెప్టెంబర్ 23వ తేదీన జరుగు దేశవ్యాప్త బ్లాక్ డే నిరసన కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు కార్యకర్తలు సింగరేణి ప్రాంతం నుండి కూడా కార్మికులు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొనున్నారు. అదేవిధంగా మీ స్వస్థలాల్లో మీ మీ మండల కేంద్రాలు జిల్లా కేంద్రాలు పార్లమెంట్ కేంద్రాల్లో కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల జేఏసీతో కలసి ఈ ధర్నాలో పాల్గొనగలరు హైదరాబాదు నగరంలోని టిఎన్టియుసి నాయకులు కార్యకర్తలందరూ హైదరాబాదులోని శివం టెంపుల్ రోడ్ లో గల సెంట్రల్ లేబర్ కమిషనర్ ఆఫీసుల వద్ద జరిగే మహాధర్నకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి మణిరాం సింగ్, గద్దల నారాయణ, ఓ జీవరత్నం, తలారి రాజు, కొంచెం భూపతి, ఎండి హసన్, సిహెచ్ రమేష్, గంగాధర్ గౌడ్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు..



# గత ప్రభుత్వంలో పబ్లిసిటీ తప్ప చేసిందేమీ లేదు

## చెప్పిన హామీలను ఎన్డీఏ కూటమి నెరవేరుస్తోంది

## పింఛన్ దారులకు పెద్దకొడుకుగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రిచంద్రబాబు

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

అనంత పురం సెప్టెంబర్ 20 వాయిస్ టుడే: శింగనమల నియోజకవర్గం,పుట్లూరు మండలం,చామవేముల గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి100 రోజుల్లో ఇచ్చిన హామీలల్లో ముఖ్యమైన 5 హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారంగా ప్రతినెలా 1వ తారీఖున ఇంటి వద్దకే పెన్షన్ అందించి ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని అని అన్నారు.రానున్న రోజుల్లో చెప్పిన ప్రతి హామీను నెరవేరుస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మీడియా ముందుకువచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి కనీసం ప్రజలలో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసుకున్నాడని ధ్వజమెత్తారు.గత వైసిపి ప్రభుత్వం కేవలం ఆర్భాటాలు చేయడం తప్ప రాష్ట్రానికి ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు తమ ఎమ్మెల్యే ఎవరు అని కూడా తెలియని పరిస్థితి గత ప్రభుత్వంలో నెలకొందనితెలిపారు.ఈ కూటమి ప్రభుత్వంలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతినెల ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట

## ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్..

ఏలూరు, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): విధి నిర్వహణలో నిమగ్నమయ్యే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హోమ్ గార్డ్స్ సమస్య లను ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించారు. వాటిపై సత్వరమే తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు.పోలీస్ సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని ఎస్పి అన్నారు.



# ఆరోగ్య మిత్రులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇచ్చి,క్యాడర్ మార్పు చేయాలి

## కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు పర్మినెంట్ చేయాలి

## ఎ.జె.రమేష్, CITU జిల్లా కార్యదర్శి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 20: గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య ట్రస్ట్ లో పని చేస్తున్న వేయి మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ క్యాడర్ ని డిపిఓ క్యాడర్ గా మార్చాలని,జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని సమ్మె చేస్తుంటే,సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేయాలని,లేని యెడల సీఐటీయూ అనుబంధ సంఘాల నుండి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ అన్నారు.జిల్లా కలక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్ లో ఆరోగ్య శ్రీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాను బ్రహ్మాచారి,కోశాధికారి జిలకర పద్మ,ఉపాధ్యక్షులు ఈసం వెంకటమ్మ, దొడ్డ రవి కుమార్,సహాయ కార్యదర్శి కె.సత్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని,హామీలు అమలు చేయకపోగా సమ్మె లోకి ప్రభుత్వమే నెట్టేసిందని అన్నారు.ఔట్ సోర్సింగ్ విధానం లో కార్మికుల ఖాతాల్లోకి కాంట్రాక్టర్ నుండి జమ కావల్సిన పిఎఫ్, ఇయస్ఐ వాటా జమ కావడం లేదని,ఉద్యోగుల నుండి మాత్రం జమ అవుతున్నాయని అన్నారు.తక్షణమే ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరానికి ఆరోగ్య శ్రీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కృష్ణ, వెంకటేశ్వర్లు,రమేష్ తదితరులు నాయకత్వం వహించారు.

# ఆంధ్రప్రదేశ్ పర్యాటకుల స్వర్గధామం

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

## పర్యాటకం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



విజయవాడ, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని, పర్యాటక అభివృద్ధిపై ఏపీటీడీసీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఆటోనగర్ లో ఉన్న ఏపీ టీడీసీ( ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ) కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పర్యాటక అభివృద్ధి కోసం భవిష్యత్ ప్రణాళికలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాఖాపరమైన సమస్యలపై ఆరా తీశారు. ప్రతి వారం సమీక్షా సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. అధికారులంతా ఐకమత్యంతో పని చేసి పర్యాటక సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటకుల స్వర్గ ధామమన్నారు. రాష్ట్ర పర్యాటకంపై సోషల్ మీడియా ద్వారా విరివిగా ప్రమోషన్ లు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళాలి అని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి త్వరతగతిన పరిష్కరించాలని చెప్పారు..ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, టెంపుల్ టూరిజం, అగ్రి టూరిజం పై దృష్టిసారించాలన్నారు. ప్రముఖ సంస్థలతో మాట్లాడి పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన పై శ్రద్ధ వహించాలన్నారు.ఎఫ్ డీసీతో సమన్వయం చేసుకొని థియేటర్ లలో పర్యాటకం పై లఘు చిత్రాలు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అంతిమంగా పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించాల్సిన బాధ్యత తమదే అని గుర్తుంచుకోవాలన్నారు. టూరిజం సర్క్యూట్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పర్యాటకులు 2,3 రోజులు టూరిజం స్పాట్ లో గడిపేలా వసతులు ఉండాలన్నారు.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిడదవోలు నియోజకవర్గంలో పర్యాటక ప్రాంతానికి అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని, స్థానికంగా ఉన్న కెనాల్ అభివృద్ధికి చర్యలు తీసుకొని బోటింగ్, రిసార్ట్ లు ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్నారు.

అదేవిధంగా త్వరలోనే సినీ నిర్మాతలతో సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు. ఇక పర్యాటక ఉత్సవాలైన విశాఖ, భీమిలి ఉత్సవ్, ఫ్లెమింగ్ ఫెస్టివల్, అరకు బెలూన్ ఫెస్టివల్, నాగాయలంక బోట్ రేస్, గండికోట ఫెస్టివల్, ఎఫ్ 1హెచ్ 20 ఫార్ములా రేస్, కాకినాడ బీచ్ ఫెస్టివల్, నేచురల్ హెరిటేజ్ ఫెస్టివల్, లేపాక్షి ఫెస్టివల్ తదితరుల ఉత్సవాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులు కోరగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నెలల వారీగా టూరిజం శాఖ ద్వారా నిర్వహించాల్సిన ఫెస్టివల్ ల లిస్ట్ ను మంత్రికి చూపించి వివరించారు.సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీ టీడీసీ) ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఎ.ఎ.ఎల్. పద్మావతి, ఓఎస్డి, జనరల్ మేనేజర్లు, సీఈ లు, ఎస్ ఈ లు పాల్గొన్నారు.



## దళితులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే నాయిని

### దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: పెద్దమ్మగడ్డ దళితుల సమాధులను పరిరక్షించాలని ములుగు రోడ్డు పెద్దమ్మగడ్డ క్రాస్ రోడ్డు వద్ద ధర్నా చేస్తున్న పెద్దమ్మగడ్డ దళితులకు పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మద్దతు తెలిపారు. గురువారం ఎటువంటి అనుమతులు లేకుండా పెద్దమ్మగడ్డ దళితులు సమాధులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరికి అధికారులు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య అని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎన్నో ఏళ్లుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్ష్యారాస్యత వలన మ్యుటేషన్ గాని, పట్ట చేసుకోవడం గాని చేయలేదన్నారు. ఇదే అధనుగా చేసుకుని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకుని అన్యాయంగా కూలగొట్టారని నాయిని మండిపడ్డారు. ఈ సందర్బంగా వారి ధర్నాకు మద్దతు తెలిపి దోషులను చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో లాండ్ ఆర్డర్ సమస్య లేకుండా సమస్య పరిష్కారం అయ్యేలా పోలీస్ కమీషనర్ కు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రికి విషయం తెలియజేస్తానని హామీ ఇచ్చారు.



## అభివృద్ధి ప్రాజెక్టులను పరిశీలించిన కుడా చైర్మన్ ఇనగాల

వాయిస్ టుడే, హనుమకొండ: కుడా చేపట్టిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే మరియు సంబందిత అధికారులతో కలిసి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నగరం యొక్క మౌలిక సదుపాయాలు మరియు పర్యాటక ఆకర్షణను పెంపొందించే లక్ష్యంతో కుడా ద్వారా చేపట్టిన, చేపడుతున్న పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులైన పద్మాక్షి టెంపుల్ దగ్గరిలోని సాంస్కృతిక వ్యక్తీకరణకు కేంద్రమైన సరిగమ స్కల్ప్చర్ పార్క్, భక్తులకు మరియు సందర్శకులకు యాక్సెస్‌ను మెరుగుపరచడం కోసం నిర్మించిన పద్మాక్షి టెంపుల్ అప్రోచ్ రోడ్ ను, భద్రకాళి సరస్సు వద్ద విశ్రాంతి కార్యకలాపాలకు అందమైన నేపథ్యాన్ని అందిస్తూ నివాసితులు మరియు పర్యాటకులకు కోసం ఏర్పాటు చేసిన భద్రకాళి ప్రొమెనేడ్, సంగీతం మరియు ప్రకృతి కలయికతో నగరానికి జీవం పోయడం, కుటుంబ విహారయాత్రలకు ప్రసిద్ధ ప్రదేశంగా నిర్మించిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్, ఆధునిక అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను, అప్‌గ్రేడ్ చేస్తూ ఆలయ వీధుల ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక పవిత్రతను కాపాడటం కోసం నిర్మిస్తున్నటువంటి భద్రకాళి టెంపుల్ మాడ వీధులు, రుద్రేశ్వర స్వామి వారి వెయ్యి స్తంభాల దేవాలయ పరిసరాలను మరియు ఇతర ప్రదేశాలను పరిశీలించారు.



## ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

వాయిస్ టుడే సెప్టెంబర్ ( గుమ్మడిదల మండల ప్రతినిధి సంగారెడ్డి జిల్లా ) : గుమ్మడిదల్ మండల్ దోమడుగు గ్రామంలో శ్రీ యాదవ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ యాదవ్ వికాస్ చింటూ శివ పి శివ జంగా దాసు గణేష్ రమేష్ సంతోష్ మనిష్ తదితరులు పాల్గొని దోమడుగు గ్రామంలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం జరిపించి ఈ నిమజ్జన కార్యక్రమంలో కాలనీ యువత గ్రామ ప్రజలు యాదవ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామంలో యువత భక్తీ శ్రద్ధలతో పూజించామని చాలా మంది భక్తులు నామ సంకీర్తనలు భజనలతో గణపతి చిన్న పెద్ద తేడా లేకూండా గంగమ్మ చెంతుకు చేర్చి నిమజ్జనం చేయడం జరిగింది.

## భర్తను కడ తీర్చాలని చూసిన భార్య

నాగిరెడ్డిపేట: భార్యాభర్తల పవిత్ర బంధానికి మచ్చ తెచ్చిన ఓ మహిళ ఉదాంతమిది. నాగిరెడ్డిపేట మండలంలోని బంజర తండ గ్రామంలో ధారావత్ నిర్మల, మోహన్ భార్యాభర్తలు. ధరావత్ మోహన్ కు ఆరోగ్యం బాగాలేకపోవడంతో భర్తను కడతేర్చాలని చూసిన వైనం ఇది. సీఐ రవీందర్ వివరాల ప్రకారం.... మంగళవారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో ధారావత్ మోహన్‌ను బాధితుని భార్య నిర్మల భర్త ఆరోగ్యం బాగో లేకపోవడంతో, సంసార జీవితానికి పనికి రాకపోవడంతో విసుగు చెందిన నిర్మల కడతేర్చాలని ఓ పథకం పన్ని, తమ ఇంట్లోకి దొంగలుదూరి బంగారమును దొంగిలించడం దొంగిలించాలని అలజడికి మేల్కొన్న భర్తను కత్తులతో దాడి చేశారని ఓ బూటకపు పథకమును పతకమును రూపొందించుకొని పథకం ప్రకారం నిద్దిస్తున్న భర్త పై అర్ధరాత్రి గొడ్డలితో దాడి చేసిందని, బాధితుడు స్పృహ కోల్పోవడంతో మృతి చెందాడని గ్రహించి సమీపంలో ఉన్న వినాయక మండపం వద్ద నిద్రిస్తున్న యువకులకు తమ ఇంట్లో దొంగలు పడి భర్తను కత్తులతో గొంతు కోశారని తెలపడంతో వారందరూ కలిసి వెళ్లి చూడగా బాధితుడు స్పృహలోకి వచ్చి రక్తపు మడుగులో నుంచి లేచి రక్తం కడుక్కుంటుండడం తో ఒక్కింత ఆశ్చర్యానికి గురైందని చెప్పారు.

# హనుమకొండలో భారీగా పట్టుబడిన గంజాయి

### పుష్ప సినిమా తరహాలో గంజాయి రవాణా

### హసన్ పర్తి వద్ద 338కిలోల గంజాయి పట్టివేత

### గంజాయి స్మగ్లర్ అరెస్ట్



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: పుష్ప సినిమా తరహాలో పెద్దమొత్తంలో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న స్మగ్లర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన శుక్రవారం జరిగింది. గంజాయి అక్రమరవాణాకు పాల్పడుతున్న గంజాయి స్మగ్లర్ ను హసన్ పర్తి పోలీసులు మరియు తెలంగాణ యాంటి డ్రగ్స్ వరంగల్ విభాగం పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. స్మగ్లర్ నుండి పోలీసులు సుమారు రూ.85లక్షల విలువ గల 338 కిలోల గంజాయితో పాటు గంజాయిని తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టు కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాల ప్రకారం పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తూర్పు గోదావరి జిల్లా వైరామవరం మండలం, పాతకోట కు చెందినకిలో లక్ష్మీ నారాయణ (24) అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన మరో నిందితుడి ఆదేశాల మేరకు కిలో లక్ష్మీ నారాయణ ఈ నెల 17వ తారీఖున ఒడిషా రాష్ట్రం చితరకొండ మండలంకు చెందిన నాలుగురు వద్ద 338 కిలోల గంజాయిని 96 ప్యాకేట్లు గా మార్చి వాటిని ఎవరికి అనుమానం రాకుండా వుండేందుకు ట్రాక్టర్ ట్రాలీ అడుగు భాగంలో రహస్యంగా ఒక డబ్బాను ఏర్పాటు చేసి అందులో గంజాయి ప్యాకెట్లను భద్రపర్చి వాటిని ట్రాక్టర్ ద్వారా ధారకొండ నుండి కామారెడ్డి జిల్లా బికనూర్ మండలం వద్దకు భద్రాచలం, ములుగు, హనుమకొండ మీదుగా సిద్దిపేటకు చెరవేస్తున్న క్రమంలో పోలీసులకు అందిన సమాచారంమేరకు హసన్ పర్తి ఎస్ఐ దేవేందర్ రెడ్డి అనంతసాగర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలతనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న ట్రాక్టర్ ను తనిఖీ చేయగా ట్రాలీ అడుగు భాగంలో రహస్యంగా ఏర్పాటు చేసిన డబ్బాలో గంజాయిప్యాకెట్లను గుర్తించారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడుకి గంజాయి తీసుకరమ్మని చెప్పిన వ్యక్తితో పాటు గంజాయిని అందజేసిన వ్యక్తులు ఇరువురు ప్రస్తుతం పరారీలోవున్నారని కమీషనర్ తెలిపారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఏసీపీ సైదులు, కాజీపేట ఏసిపి తిరుమల్, తెలంగాణ యాంటి డ్రగ్స్ వరంగల్ విభాగం సిఐ సురేష్, హసన్ పర్తి సిఐ చేరాలు ఎస్ఐ దేవేందర్, రవితో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



## ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు



నల్గొండ గ్రామీణం: ధాన్యం కొనుగోళ్లకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. కేంద్రాల ఎంపిక వేగంగా చేపడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. రైతుల ద్వారా బయోమెట్రిక్ లేదా ఐరిస్ సేకరించిన తర్వాతే ధాన్యం కొనుగోలు చేయాలనే విధానాన్ని అమలు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో గతంలో ఇచ్చిన బయోమెట్రిక్ పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో వరి 10,58,836 ఎకరాల్లో సాగు చేశారు. అందుకు 1005 కేంద్రాలు ఏర్పాటుకు చేయనున్నట్లు తెలుస్తోంది. కొనుగోలు కేంద్రాలు అక్టోబరు ఒకటి నుంచి ప్రారంభించనున్నారు.

### కావాల్సిన యంత్రాల ఏర్పాటు

కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన యంత్రాలను మార్కెటింగ్ శాఖ ఏర్పాటు చేయనుంది. టార్ఫాలిన్లు, తూర్పార పట్టే యంత్రాలు, తేమ, తూకం యంత్రాలను సమకూర్చేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. కేంద్రానికి వచ్చే ధాన్యం బట్టి వాటికి తగ్గట్లు యంత్రాలు అందజేస్తారు. వాటికి సంబంధించిన తేమ, తూకం యంత్రాలు మరమ్మతు చేయిస్తున్నారు. మార్కెట్ కమిటీలో వాటిని ఉంచి.. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే మహిళా సంఘాలు ఇతర కేంద్రాల నిర్వాహకులకు ఇస్తారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి నిర్వాహకులకు ఆయా శాఖల ద్వారా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు.



## రాగితీగ దొంగల ముఠా దొరికింది

జడ్చర్ల: సోలార్ విద్యుత్తు ప్లాంట్లలో రాగితీగ చోరీ చేసే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ముగ్గురు ముఠా సభ్యులను పట్టుకొని వారి నుంచి రూ.4.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జునగౌడ్, మిడ్జిల్ ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలో ఎనిమిది చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్న 11 మంది ముఠా సభ్యులున్నారు.

### పగలు రెక్కీ.. రాత్రి చోరీ..

ఏపీలోని నంద్యాల జిల్లా డోన్ సమీపంలోని ద్రోణాచలం. నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు, పాలమూరులోని పెబ్బేరు, మానపాడు ప్రాంతాలకు చెందిన వీళ్లంతా ఒకే కుటుంబానికి చెందిన బంధువులు. విలువైన సోలార్ విద్యుత్తు తీగలు, బ్యాటరీలు ఇతర వస్తువులు చోరీలు చేస్తారు. పగలు ఆటోలో రెక్కీ నిర్వహించి ఎక్కడ చోరీ చేయాలో గుర్తిస్తారు. రాత్రివేళ సోలార్ ప్లాంట్ల వద్దకు వెళ్లి కటింగ్ ప్లేయర్‌తో తీగలు కత్తిరించి ఆటోలో తీసుకొని పరారవుతారు. ప్లాంట్ల వద్ద భద్రత సిబ్బంది ఉంటే వాళ్లపై రాళ్లతో దాడి చేస్తారు. భయంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోగానే తీగలు కత్తిరించి పరారవుతున్నారు. వీళ్లపై మిడ్జిల్ మండలం రాణిపేట, చిన్నచింతకుంటలో రెండేసి, బోయినపల్లి, అడ్డాకుల, మానవపాడు, మక్తల్‌లో ఒక్కోటి చొప్పున కేసులు ఉన్నాయి. వీరిలో ఇద్దరు వజ్రగిరి బాలస్వామి, వజ్రగిరి జయరాజ్(తండ్రీకొడుకులు) ఈనెల 10న బోయినపల్లి సోలార్ ప్లాంట్ వద్ద తీగలు కత్తిరించడానికి వెళ్లి విద్యుదాఘాతంతో మృత్యువాత పడ్డారు.

# స్పృజనాత్మకం.. వైజ్ఞానికం

### విభాగ్‌స్థాయి గణిత, విజ్ఞాన మేళా

### నాలుగు జిల్లాల విద్యార్థుల హాజరు



కోరుట్ల: విద్యార్థులు మేధాశక్తికి పదును పెట్టారు.. సృజనాత్మకతను వెలికితీసి వైజ్ఞానిక ప్రదర్శనలిచ్చారు. కోరుట్ల పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో రెండు రోజులుగా శ్రీసరస్వతీ విద్యాపీఠం, హైదరాబాద్ ఆధ్వర్యంలో విభాగ్‌స్థాయి గణిత, విజ్ఞాన మేళా నిర్వహించారు. ఈ మేళాకు సిద్దిపేట, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొని వివిధ రకాల గణిత, సైన్స్ ప్రదర్శనలిచ్చారు. విద్యార్థులు ప్రదర్శనలతోపాటు వాటి పనితీరును క్షుణ్ణంగా వివరించారు. వీటితోపాటు 100 మంది విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గణిత, విజ్ఞాన మేళా, క్వీజ్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మొదటి ముగ్గురు విద్యార్థులను తెలంగాణ ప్రాంత మేళా(రాష్ట్రస్థాయి)కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

**గాలి కాలుష్యం:** కోరుట్ల పట్టణంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్‌లో 9వ తరగతి చదువున్న బోగ తనుశ్రీ గాలి కాలుష్యం ఏవిధంగా అవుతుందో తయారు చేసి ప్రదర్శించారు. నిత్యం వాహనాలు, కట్టెలు మండించడం, అడవులు తగలబడిపోవడం, ఫ్యాక్టరీల ద్వారా, చెట్లు నరికివేయడంతో గాలి కాలుష్యం అవుతుందని పాత్రలను ప్రదర్శించి వివరించారు. గాలి కాలుష్యం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను చేయించారు. దీని తయారీకి 3 రోజుల పట్టినట్లు, అందుబాటులోని వాహనాల బొమ్మలు, అట్టముక్కలు, మొక్కలు, ఇనుప చువ్వలు, ఇతర పరికరాలతో తయారు చేశారు. **చంద్రయాన్-3:** జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయంలో 9వ తరగతి చదవుతున్న మాడిశెట్టి నితీష్ చంద్రయాన్-3ని స్వయంగా రూపొందించి ప్రదర్శించారు. చంద్రయాన్-3 పనితీరు దాని వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ప్రయోగం తయారీకి రెండు రోజుల సమయం పట్టిందని తెలిపారు. అట్టముక్కలు, దూది, సిరంజి, గ్లూకోజ్ పైపులను వినియోగించి చంద్రయాన్-3 ప్రయోగం తయారు చేసినట్లు చెప్పారు.